# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

గురువారం, 19 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్

### బాలుడు కోలుకోవడానికి ఏం చేయడానికైనా సిద్ధమని ప్రకటన



**సినిమా ప్రతినిధి:** పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని ఆ చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ తెలుసుకున్నారు. శ్రీతేజ్ చికిత్స పొందుతున్న కిమ్స్ ఆసుపత్రిని అల్లు అరవింద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ వైద్యాధికారులు, శ్రీతేజ్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు.




# అదానీ, మోదీ బంధం దేశ ప్రతిష్ఠకు భంగం

## అదానీ సంస్థల అవినీతిపై జేపీసీ వేయాలి.. లేదంటే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా

- అదానీ విషయంలో కేసీఆర్ వైఖరి చెప్పాలి: సీఎం రేవంత్
- టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్
- రోడ్డుపై బైఠాయించిన సీఎం, మంత్రులు, ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 18:** ప్రధాని నరేంద్ర మోదీ, అదానీ బంధంతో ప్రపంచ దేశాల ముందు దేశ ప్రతిష్ఠ దిగజారిందని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్ల కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను పెంచితే.. తన చిన్ననాటి మిత్రుడు అదానీతో మోదీ స్నేహం వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కొన్ని రోజులుగా పార్లమెంటు ఉభ యసభల్లో ఇండియా కూటమి నేత లు అదానీ అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని పట్టుబడుతున్నా ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌లు స్పందించడం లేదని సీఎం విమర్శించారు. అదానీ సంస్థల అవినీతిపై బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, కవిత స్పందించాలని, వారు ప్రజలవైపా, అదానీ, ప్రధాని వైపా చెప్పాలన్నారు. అమెరికా దర్యాప్తు సంస్థలు అదానీలపై చేసిన ఆర్థిక అవకతవకల ఆరోపణలు, మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై ఇప్పటివరకు ప్రధాని మోదీ స్పందించకపోవటానికి నిరసనగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చలో - మిగతా 2వ పేజీలో

# బెదిరేది లేదు

- ప్రధానిపై వ్యక్తిగత విమర్శలపై జనం నవ్వుకుంటున్నారు
- అదానీ గురించి తెలియకుండానే వంద కోట్లకు ఒప్పుకున్నారా?
- సీఎం రేవంత్‌పై కేంద్ర హోం మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం




**హైదరాబాద్, డిసెంబర్ 18:** ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులు, పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిగా సరైన పాలన చేయడంలేదని.. బీఆర్ఎస్ హయాం లో జరిగిన అవినీతి మీద ముందు డుగు పడటం లేదని ఆయన అన్నా రు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిల బెట్టుకోకుండా అన్నిరకాల వైఫల్యం తో.. 12 ఏళ్లలో రావాల్సిన ప్రజావ్యతి రేకతను 12 నెలల్లోనే కూడగట్టుకు న్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ మీద వ్యక్తిగత విమ ర్శలు చేస్తూ.. రేవంత్ రెడ్డి ధర్నా చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుం టున్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయ కుడిగా ఉన్నన్ని రోజులు.. ఆ పార్టీని కాపాడే నాథుడే రాడన్నారు. జేపీసీ వేయకపోతే రాష్ట్రపతిభవన్ ముందు ధర్నా చేస్తామని రేవంత్ చెప్పడం సిగ్గుచేటన్నారు. వారి తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడద న్నారు. రాష్ట్రపతి భవన్ ముందుకాదు కదా.. అమెరికా వెళ్లి వైట్‌హౌజ్ ముందు ధర్నా చేసినా.. భయపడేది లేదని చెప్పారు. బుధవారం కిషన్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఒక్కటేనని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులేనని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం పడిపోతే.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డికి చెప్పిందా?.. అందుకే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పాట పాడుతున్నాడా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ బొమ్మ బొరుసు లాంటి వ్యక్తులని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో.. ఆ రెండు పార్టీల పనిచేసే తీరు ఒక్కటేనని తెలి పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పీఏసీ చైర్మన్‌గా, ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ నియమించడం కంటే బలమైన దోస్తీ ఉంటుందా అని అన్నారు. కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కేసీ ఆర్ మారిస్తే.. రేవంత్ రెడ్డి మరింత దిగజారుస్తున్నాడన్నారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం కేవలం సెన్సేషన్ క్రియేట్ చేయడం కోసమేని అన్నారు.

### స్కిల్ యూనివర్సిటీకి రూ. వంద కోట్లన్నప్పుడు గుర్తు రాలేదా...

అదానీ విషయం మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని కిషన్ రెడ్డి అన్నారు. రూ. వంద కోట్లను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు అదానీ గురించి గుర్తులేదా అని ప్రశ్నించారు. వంద కోట్ల సహాయం ఎందుకు అడిగారు.. ఎందుకు ఇస్తామన్నారు.. ఇవన్నీ ప్రజలకు - 2వ పేజీలో




# కేసీఆర్ మాటే ఫైనల్

- కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎస్ ఎస్కే జోషి
- గేట్ల ఆపరేషన్ సరిగా లేకే కుంగింది: ఐఏఎస్ రజత్

**హైదరాబాద్, డిసెంబర్ 18:** అప్పటి సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకే తుమ్మిడిహట్టి నుంచి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మార్చినట్లు మాజీ సీఎస్ ఎస్కే జోషి కాళేశ్వరం కమిషన్ ముందు తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణకు బుధవారం మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారి రజత్‌కుమార్ హాజరయ్యారు. తుమ్మిడిహట్టి నుంచి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఎందుకు మార్చారని కమిషన్ ప్రశ్నకు... అక్కడ నీటి లభ్యత ఎక్కువ లేదని సీడబ్ల్యూసీ చెప్పిందని ఎస్కే జోషి కమిషన్‌కు తెలిపారు. ప్రాజెక్ట్ స్థలాన్ని ఎవరు మార్చారని కమిషన్ ప్రశ్నించింది. నాటి సీఎం, మంత్రులు నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని జోషి చెప్పారు. అయితే క్యాబినెట్ సబ్ కమిటీ అంటూ ఏమీ లేదని జోషి పేర్కొన్నారు. సీఎం నిర్ణయంమేరకే మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందా అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రభుత్వ నిర్ణయం మేరకు.. అని జోషి సమాధానం చెప్పారు. ప్రభుత్వం ఎవరు అని కమిషన్ ప్రశ్న వేయగా.. సీఎం, మంత్రులు అని జోషి జవాబిచ్చారు. అప్పటి సీఎం నిర్ణయమే ఫైనల్ కదా అని ప్రశ్నించగా అవునని తెలిపారు. హైపవర్ కమిటీ గురించి తెలియదని తొలుత జోషి సమాధానం ఇవ్వగా.. తర్వాత వేరే జీవో చూపించాక అవునని ఒప్పుకున్నారు. అది టెక్నికల్ కమిటీ మాత్రమేనని వెల్లడించారు. మహారాష్ట్ర వైపు ముంపు ఎక్కు వగా ఉండడం వల్లే మేడిగడ్డ బ్యారేజీ కట్టారన్నారు. కాళేశ్వరం కాంప్లెక్స్ ప్రాజెక్ట్.. 28 ప్యాకేజీలు.. 8 లింకులతో కట్టారని - మిగతా 2వ పేజీలో

# రైతులందరికీ భూధార్




- ధరణికి చెల్లు.. భూభారతి బిల్లు
- భూ హక్కుల పరిరక్షణే లక్ష్యం
- సామాన్యులకు ఉపయోగపడేలా చట్టం
- ధరణిని బంగాళాఖాతంలో వేశాం
- చర్చావేదికలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాం
- హరీశ్‌రావు సూచనలను కూడా తీసుకున్నాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి
- నేడు శాసనసభలో బిల్లుపై చర్చ

ఇద్దరు వ్యక్తులు కలిసి ఆర్వోఆర్ చట్టాన్ని రహస్యంగా తయారు చేశారు. దీనిని నాడు అద్భుతమైన చట్టమని చెప్పుకున్నారు. ఆ చట్టం ద్వారా ధరణి అనే భయంకరమైన భూతాన్ని, ఏ పాపం తెలియని సామాన్య ప్రజలపై ప్రయోగించారు. తద్వారా అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. తండ్రీకొడుకుల మధ్య, అన్నద మ్ములు, చివరికి భార్యాభర్తల మధ్య కూడా తగాదాలు, హత్యలకు ఆర్వోఆర్ చట్టం కారణమైంది. భూములు కాజేసినవారు సేఫ్‌గా లాకర్లలో పెట్టుకున్నట్లు ఆ భూముల వివరాలు ధరణిలో దాచిపెట్టుకున్నారు. రాష్ట్రంలోని పేదల ప్రజల పాలిట ఆర్వోఆర్ మహాశాపంగా మారింది. ఎన్నికల సమయంలో మేం ఇచ్చిన మాట ప్రకారం, అద్భుతమైన చట్టాన్ని తీసుకొస్తున్నాం. - మంత్రి పొంగులేటి

- 2లో

# కరీంనగర్ జిల్లా నుంచి పొన్నం పారిపోయిండు!

- ఆయన ఫస్ట్ టైం ఎమ్మెల్యే.. సభా నియమాలు తెలియదు
- గురుకులాలను వేధిస్తున్న ఫుడ్ పాయిజన్ సమస్య
- విద్యార్థులకు పాముకాట్లు.. ఎలుకల కాట్లు
- థియేటర్‌లో మహిళ చనిపోతే కేసులు పెడుతున్నరు?
- గురుకుల ఘటనలపై ఎందుకు కేసు పెట్టరు: ఎమ్మెల్యే గంగుల



**హైదరాబాద్, డిసెంబర్ 18:** అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా నుంచి గెలవలేకే పొన్నం ప్రభాకర్ పొరుగు జిల్లాకు పారిపోయి, అక్కడి నుంచి గెలిచాడని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్దేశిస్తూ - మిగతా 2వ పేజీలో

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ నచ్చిన చోట

# పోటీ చేయలేదా?

- దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో నాపై పోటీ చేయండి
- గంగుల మూడుసార్లు పార్టీ మారారు..
- గురుకులాలకు అద్దెలు కట్టని వారు..
- వాటిలో సంస్కరణలపై మాట్లాడడం విడ్డూరం: పొన్నం



**హైదరాబాద్, డిసెంబర్ 18:** 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేత హరీశ్‌రావు సైతం గతంలో తమకు నచ్చిన ని యోజకవర్గాల్లో పోటీ చేశారు. అంతమాత్రా న వారు ఆయా జిల్లాల నుంచి పారిపోయినట్లు మీరు భావిస్తున్నారా?' అంటూ మం త్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ - 2వ పేజీలో



# ఆటో నడుపుతూ అసెంబ్లీకి కేటీఆర్

## రోజుకో వేషధారణలో శాసనసభకు..

### ఆటో కార్మికులకు అండగా నిలవాలని డిమాండ్

**హైదరాబాద్, డిసెంబర్ 18:** ప్రస్తుతం కొనసాగుతున్న సమావేశాల్లో రోజుకో సన్నివేశానికి అసెంబ్లీ వేదికవు తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రోజుకో వేష ధారణలో శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. మంగళ వారం నల్ల చొక్కాలు ధరించి రాగా బుధవారం ఆటో డ్రైవర్ల వేషధారణలో అసెంబ్లీకి వచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మొదటి రోజు అదా నీ, రేవంత్ రెడ్డి టీషర్ట్స్‌తో, రెండో రోజు నల్లా చొక్కాలు ధరించి, లగచర్ల రైతులకు మద్దతుగా బేడీలతో వచ్చారు. అయితే బుధవారం ఆటో డ్రైవర్ల వేషధారణలో వచ్చి వారి సమస్య లపై చర్చించాలని డిమాండ్ చేశారు. కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఆటోల్లోనే రావడం విశేషం. మాజీ మంత్రి కేటీఆర్ కొందరు ఎమ్మెల్యేలను ఎక్కించుకుని స్వయంగా తానే ఆటో నడుపుతూ అసెంబ్లీకి వచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఆటో కార్మికులకు అం డగా నిలవాలని.. 93 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమని కేటీఆర్ ఆరోపించారు.

# జనవరి 2 నుంచి టెట్

## రోజూ రెండు సెషన్లలో పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబర్ 18:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్ వచ్చేసింది. జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్టు - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 19 డిసెంబర్, 2024

# జనవరి 2 నుంచి టెట్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు బుధవారం ప్రకటించారు. మొత్తం పది రోజులు.. ప్రతి రోజు రెండు సెషన్లలో ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. సెషన్-1 ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు.. సెషన్-2 మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ను స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబా టులో ఉంచినట్టు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నర్సింహారెడ్డి తెలిపారు. పేపర్-1 పరీక్షలు జనవరి 8, 9 10, 18 తేదీల్లో.. పేపర్ పరీక్షలను 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో జరగనున్నట్లు వెల్లడించారు. జనవరి 2న ఉద యం, మధ్యాహ్నం సెషన్లలో సోషల్ స్టడీస్ (పేపర్ పరీక్ష, 5న ఉదయం సెషన్‌లో సోషల్ స్టడీస్ (పేపర్-2), మధ్యాహ్నం సెషన్‌లో మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ (పేపర్-2) పరీక్షలు జరగనున్నాయి. లోకల్ జిల్లాల ఆధారం గా పరీక్షలను నిర్వహించనున్నారు.

# కరీంనగర్ జిల్లా నుంచి పొన్నం పారిపోయిండు!

(మొదటి పేజీ తరువాయి)

ఘాటు విమర్శలు చేశారు. మొదటిసారి సభకు వచ్చిన పొన్నం ప్రభాకర్‌కు సభా నియమాలు తెలియవని వ్యాఖ్యా నించారు. విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్లలో విద్యార్థులు మంచాన పడుతున్నారని, పాములు, ఎలుకల కాట్లతో ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే వాపోయారు. ఒక థియేటర్‌కు హీరో వచ్చి, తొక్కిసలాట జరి గి.. మహిళ మృతిచెందితే కేసులు పెట్టిన వా రు.. గురుకులాల్లో నెలకొన్న పరిస్థితులపై ఎందుకు కేసులు పెట్టరని ప్రశ్నించారు. తాను గురుకులాల్లో విద్యార్థినులు ఎదుర్కొన్న కష్టాలపై మంత్రి సీతక్క ప్రసంగిస్తారని భావి ంచానని, కానీ.. మంత్రి వాటి గుర్తించి మా ట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి పాలకులు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. తెలంగాణ రాకముందు 261గురుకులాలు ఉండగా, వాటి లో కేవలం 7,500 మంది చదివే అవకాశం ఉండేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలను 1,029కు పెంచిం దని, తద్వా రా వేలాది మంది గురుకులాల్లో చదువుకునేందుకు అవకాశం వచ్చిం దని కొనియా డారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలు మొదలయ్యాయని దుయ్యబట్టారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ నచ్చిన చోట పోటీ చేయలేదా?

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుడు గంగుల కమలాకర్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలకు ద మ్ముంటే వచ్చే ఎన్నికల్లో తనపై పోటీ చేయాలని సవాల్ చేశారు. గంగుల కమలాకర్ మూడుసార్లు, మూడు పార్టీ మారారని, అ లాంటి వారు తనపై వ్యాఖ్యలు చేయడం వి డ్డూరమన్నారు. పార్లమెంట్‌లో పెప్పర్ స్ప్రే ఆరోపణలపైనా పొన్నం స్పందించారు. 'నాడు నేను స్ప్రే చేసింది.. పెప్పర్ స్ప్రేనా? కాదా?' అనే అంశం పార్లమెంట్ ప్రొసీడింగ్‌లో ఉంటుంది' అని తేల్చిచెప్పారు. తనను ఫస్ట్ ఎమ్మెల్యే అని సంబోధించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గంగుల వ్యాఖ్యలను రి కార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కో రారు. గత ప్రభుత్వం 2014 నుంచి అధికా రం కోల్పోయే వరకు ఎన్నో గురుకుల భవనాలకు అద్దె చెల్లించలేదని మండిపడ్డారు. అలాంటి పార్టీ నేతలు కాంగ్రెస్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఒక గుడ్డు ధర రూ. 5 ఉన్నప్పుడు.. కేవలం రూ.3కు టెండర్ ఇచ్చి నవారు గురుకులాల గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. తానూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదువుకున్నానని, విద్యా ర్థుల సమస్యలు తనకు తెలుసునన్నారు. దర్జాగా ప్రైవేటు పాఠశాలల్లో చదివిన ఎమ్మెల్యే గంగులకు పిల్లల సమస్యలు ఎలా తెలుస్తాయని చురక అంటించారు.

# బెదిరేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏ ప్రాతిపదికన అదానీ మీద చర్యలు తీసుకోవాలో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఒక్క సాక్ష్యం చూపిస్తారా అని ప్రశ్నించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇటీవల వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో వరుసగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న పార్టీ.. ఇవాళ ఫ్రస్టేషన్‌లో అదానీ మాట మాట్లాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ ఇవాళ నిరూపించగలదా? అని సవాల్ విసిరారు. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొట్టడం, మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టడం తప్ప ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో ఇప్పటివరకు కూల్చిన ఇండ్ల సంగతేందని ప్రశ్నించారు. వాటికి పరిహారం ఎవరిస్తారని ప్రశ్నించారు. మూసీలో ఏడాది పాటు.. ఇండ్లు కూలుస్తారని భయంతో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు గడిపిన నిద్రలేని రాత్రులు గడిపారన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కేసుల్లో విచారణ ఎక్కడిదాకా వచ్చింది అని ప్రశ్నిం చారు. విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి విచారణ ఎక్కడిదాకా వచ్చిందన్నారు. లగచర్ల భూసేకరణ విషయంలోనూ రేవంత్‌రెడ్డి నవ్వులపాలయ్యాడన్నారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయన్నారు.

# కూలిపోయే ప్రాజెక్ట్‌పై కమీషన్ తిన్నవ్!

- దబాయించుడు తప్ప పనిచేయడం చేతకాదు
- పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీశ్‌రావు
- రోడ్ల నిర్మాణంపై బీఆర్ఎస్‌కు ఆలోచనే లేదు
- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి ఫైర్



**హైదరాబాద్, డిసెంబర్ 18:** గత ప్రభుత్వానికి పైసలొచ్చే ప్రాజె క్టులపై తప్ప రోడ్ల అభివృద్ధిపై ఆలోచనే లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో రాష్ట్రంలోని రోడ్లను విధ్వంసం చేశారని విమర్శించారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా కరీంనగర్ రహదారిని జాతీయ రహదారిగా మార్చడంపై ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అడిగిన ప్రశ్నకు మంత్రి మాట్లాడారు. ఈ రహదారికి సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో గుంతల్లేని రోడ్లే లేవని ఎద్దేవా చేశారు. ఉప్పల్‌లోని ఏడు కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ను పూర్తి చేయకుండా ఏళ్ల తరబడి దాటవేశారని విమర్శిం చారు. మాజీ సీఎం కేసీ ఆర్ ఫాం హౌస్‌కు మాత్రం రూ.700 కోట్లతో ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే వేసుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 98 శాతం రోడ్ల పనులు తామే పూర్తి చేశామని మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి చెప్పగా.. 98 శాతం మీరే చేస్తే మాకేం పని ఉంటుందని మంత్రి ఎద్దేవా చేశారు. హరీశ్‌రావుకు దబాయించడం తప్ప పనిచేయడం రాదన్నారు. కూలి పోయే కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ తీసుకున్న చరిత్ర మీదని హరీశ్‌రావును ఉద్దేశించి సంచలన ఆరోపణలు చేశారు.

# అదానీ, మోదీ బంధం దేశ ప్రతిష్ఠకు భంగం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఏఐసీసీ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. రాజ్‌భవన్ రోడ్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా, మంత్రులు నాయకులు రోడ్డుపైన బైఠాయించి నిరసన తెలిపారు. మోదీ, అదానీ.. బాయ్.. బాయ్.. అని నినా దాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అదానీ సంస్థల ఆర్థిక అవకతవకలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించడం లేదని విమర్శించారు. ఈ విషయం దేశంలోని 140 కోట్ల మంది ప్రజలందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అదానీ సంస్థల అవినీతిపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో లేదంటే రాష్ట్రపతి భవన్‌ను, పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు. దేశ సంపదను లూటీ చేసిన అదానీ ఉండాల్సింది జైల్లో అని అన్నారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇచ్చే పరిస్థితులను తీసుకువచ్చారని ఆరోపించారు.

**బ్యాంకులను అదానీ లూటీ చేశారు..**

అంతకుముందు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇంచార్జ్ దీపా దాస్ మున్షి తదితరులు మాట్లాడారు. మోదీ, అదానీ లోపాయికారీ ఒప్పందాన్ని అమెరికా దర్యాప్తు సంస్థలు బయటపెట్టాయని విమర్శించారు. దేశంలోని బ్యాంకులను అదానీ లూటీ చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. దేశ సంపద, వనరులు ప్రజలకే చెందాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశసంపదను మోదీ తన మిత్రుడికి దోచిపెడుతున్నా డని విమర్శించారు. ఈ విషయాన్ని లోక్‌సభ, రాజ్యసభలో రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే లేవనెత్తారని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేనుండగా నిన్నెవ్వడు ముట్టుకోలేడు మిత్రమా..**

కాంగ్రెస్ ఛలో రాజ్‌భవన్ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఓ ట్రక్కుపై వినూత్నంగా బెలూన్ ఏర్పాటుచేశారు. దానిపై అదానీ, మోదీ ఫొటోను ము ద్రించి ఉంది. ఫొటో కింద 'నేనుండగా నిన్నెవ్వడు ముట్టుకోలేడు మిత్రమా..' అని రాసి ఉంది. కాగా ఆ ట్రక్కుపై ప్రధాని మోదీ, అదానీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాస్కులు ధరించి పలువురు నిరసన ప్రదర్శనలో పా ల్గొన్నారు. వారి చుట్టూ ఈడీ, సీబీఐ పేరిట టీషర్టులు ధరించి నిరసనలో పాల్గొన్నారు.

**బీజేపీ పెద్దలకు బీఆర్ఎస్ లొంగిపోయింది**

ఢిల్లీలోని బీజేపీ పెద్దలకు బీఆర్ఎస్ లొంగిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అదానీ-మోదీ బంధంపై బీఆర్ఎస్ వైఖరి చెప్పాలన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత స్పందించాలన్నారు. అవసరమైతే ఈ విషయంపై అసెంబ్లీలో చర్చిద్దామని చెప్పారు. బీఆర్ఎస్ కోరితే అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామన్నారు. దేశ ప్రజాధనాన్ని కాపాడాలనే తాము రోడ్డెక్కామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నాణానికి బొమ్మాబొరుసు లాంటివని విమర్శించారు. ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో బీఆర్ఎస్ నేతలు చీకటి ఒప్పందం చేసుకున్నారని, అరెస్టులనుంచి తప్పించుకోవడానికేనని విమర్శించారు.

# రైతులందరికీ భూధార్

**హైదరాబాద్, డిసెంబర్ 18:** నాటి దొరలు గడీల్లో కూర్చుని, అర్ధరాత్రి తయారుచేసిన ధరణిని ప్రజలు కోరుకుంటున్నట్లు పూర్తిగా ప్రక్షాళనచేసి, తెలంగాణ భూభారతి చట్టాన్ని తీసుకొస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సామాన్యుల భూ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా -భూభారతి చట్టాన్ని రూపొందించామన్నారు. అన్ని రకాల భూములకు భూధార్ నంబర్ ఇవ్వడం రైతులకు భూధార్ కార్డులు జారీచేస్తామన్నారు. ధరణి వల్ల రెవెన్యూ అధికారుల స్థాయిలో పరిష్కారం కావాల్సినవి భూ సమస్యలు కోర్టులదాకా వెళ్ళాల్సి వచ్చిందని గుర్తుచేశారు. భూ యజమానికి తెలియకుండానే భూమి చేతులు దాటిపోయేలా ధరణి చేసిందని, పేదలు వారి ఆవేదనను చెప్పుకోవ డానికి కూడా మార్గం లేకుండా చేసిందన్నారు. బుధవారం శాసనసభలో మంత్రి భూ భారతి బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బిల్లు ఉద్దేశాన్ని, ధరణి వల్ల జరిగిన నష్టాన్ని పొంగులేటి సభలో వివరిం చారు. నాలుగు గోడల మధ్య కూర్చుని వారికి అనుకూలంగా రూపొందించిన ధరణిని అప్పటి పాలకులు బలవంతంగా రాష్ట్ర ప్రజల నెత్తిమీద రుద్దారన్నారు. ధరణి మానవ సంబంధాలను సైతం దెబ్బతీసిందన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు విజయవంతంగా కొనసాగిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఏడేళ్లపాటు ఆర్వోఆర్-1971 చట్టం వరకు మంచిగానే ఉపయోగపడిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ధరణి చట్టం లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని మంత్రి విమర్శించారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్న చందంగా ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యా యని మంత్రి చెప్పుకొచ్చారు.

**హరీశ్‌రావు సూచనలు కూడా..:** తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో కలుపుతామని హామీ ఇచ్చారని, ఆ మాటలను ప్రజలు నమ్మారని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో తాము చెప్పిన మాటలను ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా నమ్మినట్లు గుర్తుచేశారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకే ఆర్వోఆర్ చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. 'భూ భారతి' చట్టం ముసాయిదాను తాము ఆగస్టులో అసెంబ్లీలో ప్రవేశపెట్టామని, ఆ తర్వాత 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు, మేధావులు, విశ్రాంత అధికారులు, ప్రజల నుంచి సూచనలు స్వీకరించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకొని కొత్త చట్టానికి రూపకల్పన చేశామన్నారు. సూచనలు ఇచ్చిన వారిలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కూడా ఉన్నారన్నారు.

**ధరణితో ఎన్నో సమస్యలు:** 2020లో ధరణిని రాత్రికి రాత్రి తీసుకొచ్చారని మంత్రి దుయ్యబట్టారు. దీని వల్ల నాలుగు నెలల పాటు వ్యవసాయేతర భూములు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. కుటుంబ అవసరాల కోసం నాడు భూములను అమ్ముకోలేక అవస్థలు పడిన అనేకం ఉన్నాయని చెప్పుకొచ్చారు. నాటి ధరణిలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ధరణి కారణంగా కేసముద్రం మండలం నారాయణపు రంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యుడు తమ గ్రామంలోని గిరిజన రైతులు పడుతున్న బాధలను తనకు వివరించిన ఉదంతాన్ని ఈ సందర్భంగా సభలో ప్రస్తావించారు. సాదాబైనామాల కింద 9.24లక్షల అప్లికేషన్లు వచ్చాయి. వేలాది పుస్తకాలు చదివిన ఓ మేధావి తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్‌తో మూడేండ్లలోనే లక్షలాది కొత్త సమస్యలు తలెత్తాయని గుర్తు చేసారు. సాదాబైనామా అంశాన్ని నాడు చట్టంలో పొందుపర్చకపోవడం వల్ల దాదాపు లక్షలాది అప్లికేషన్లు పెడింగులో ఉన్నాయన్నారు. భూ యజమానులు తమ భూ వివరాలను చూసుకోలేని పరిస్థితి ధరణి పోర్టల్‌ను రూపొందించారన్నారు. మ్యుటేషన్‌కు అనేక కొర్రీలు పెట్టారని గుర్తుచేశారు. ఈ భూ మాత చట్టంలో వాటన్నిం టికి పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భూమికి సంబంధించిన అన్ని చట్టాలను కలిపి ఒకే చట్టంగా తీసుకొస్తామని నాటి ప్రభుత్వం చెప్పి చేయలేకపోయిందని విమర్శించారు.

# బకాయిలకు గత ప్రభుత్వమే కారణం

- 'విదేశీ విద్య'కు వారి హయాంలోనే రూ.244 కోట్ల అప్పు
- మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ డ్రామాలు
- ప్రశ్నోత్తరాల సందర్భంగా సీతక్క



**హైదరాబాద్, డిసెంబర్ 18:** స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని మంత్రి సీతక్క మండిప డ్డారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంపై బీఆర్ఎస్ సభ్యులు వివేకానంద, రాజశేఖర్‌రెడ్డి, అనిల్‌జాదవ్, బలాలా బుధవారం అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానమిచ్చా రు. ఈ పథకంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 244 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని.. తాము అధికారంలోకి వచ్చాకే రూ.140.74 కోట్ల బకాయిలు చెల్లించామని స్పష్టం చేశారు. మార్చి వరకు సమయం ఉన్నా డిసెంబర్ నెలాఖరులోగా పెండింగ్‌లో ఉన్న రూ. 104 కోట్లు క్లియర్ చేస్తామని చెప్పారు. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమ లు చేస్తామన్నారు. కొత్తగా అంబేద్కర్ ఓవర్సీస్ కింద 3,488 దరఖాస్తులు రాగా.. 1,310 మంది విద్యార్థులను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థి లావణ్య బీఆర్ఎస్ హయాంలోనే ఆత్మహత్యకు పాల్పడిందని గుర్తు చేశారు. మీరు పెట్టిన రూ.4,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి చెల్లింపులకు చర్యలు తీసుకుని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. మహిళలకు తమ ప్రభుత్వం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకంగానే ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతుందని మంత్రి విమ ర్శించారు. పేదింటి మహిళలు ఎక్కేందుకు ఉచిత బస్సులు అవసరం లేదా? ఇందుకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. బైక్ డ్రాపింగ్ సర్వీసులు, ఓలా, ఉబర్ వంటి సేవలను మీరే ప్రోత్సహించారని గుర్తు చేశారు. ఆటో డ్రైవర్లకు పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందని మండిపడ్డారు.

# పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

- పది నెలల్లో బాగు చేయమంటే ఎలా?
- ఆటో డ్రైవర్లను మోసం చేసిందే మీరు..
- సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు
- బీఆర్ఎస్ నేతలపై మంత్రి శ్రీధర్‌బాబు ఫైర్



**హైదరాబాద్, డిసెంబర్ 18:** పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, పది నెలల్లో మమ్మల్ని బాగు చేయమంటే ఎలా సాధ్యమని బీఆర్ఎస్ నేతలపై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీ నిర్వహణకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుపడుతూ, ప్రభుత్వంపై ఆరోపణలు చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. తమపై ఆరోపణలు చేసేముందు, వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలన్నారు. కొత్త సభ్యులకు, సీనియర్ సభ్యులకు తేడా లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. సభ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారీతిన ఆరోప ణలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ సభ్యులు చేసిన అభ్యంతర వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2014లో సభ నిబంధనలను రూపొందించిన వారే ఇప్పుడు వాటిని పాటించడం లేదని ఎద్దేవా చేశారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఒక వేషం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో వేషం వేస్తున్నా రని విమర్శించారు. 'ఆటో డ్రైవర్ల డ్రెస్‌లు వేసుకొచ్చిన వారు గతంలో వారి కోసం ఏం చేశారు? వారిని మోసం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం' అని అన్నారు. ఆరు గ్యారెంటీలను తాము కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. పదేళ్లు ఏ ప్రాజెక్టుపై ఎంత కమీషన్ తిన్నారో చర్చించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

# కేసీఆర్ మాటే ఫైనల్

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కటే అప్రూవల్ లేదని.. వివిధ సమయాల్లో ఆయా ప్యాకేజీ లకు దాదాపు 200 అనుమతులు ఇచ్చి ఉంటారన్నారు. ప్రాజెక్టుకు బడ్జెట్ ఉందా.. లేదా సప్లిమెంటరీ బడ్జెట్ ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించింది. వార్షిక బడ్జెట్ మాత్రమే ఉంటుంది.. అవసరాన్ని బట్టి బడ్జెట్ సప్లిమెంట్ చేస్తారని జోషి తెలిపారు. బ్యారేజీ నిర్మాణ సంస్థలు ఇతర ఏజెన్సీల సాయమేమైనా తీసుకున్నాయా అని కమిషన్ ప్రశ్నించగా.. కాంట్రాక్ట్ సంస్థలు అవసరాన్ని బట్టి వేరే సంస్థల (సబ్ కాంట్రాక్ట్) సాయం తీసుకొని ఉండొచ్చని జోషి పేర్కొన్నారు. డిజైన్ల లోపం, ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ లోపం, గేట్ల ఆపరేషన్‌ల లోపం వంటి కారణాలతో మేడిగడ్డ కుంగిపోయి ఉండొచ్చని జోషి వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ నిధుల సమీకరణ కోసమేనన్న జోషి... పబ్లిక్ బాండ్స్ ఇష్యూ చేయలేదని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ప్రాజెక్ట్ నిర్మాణం చేసినట్లు వెల్లడించారు.

**గేట్ల ఆపరేషన్ సరిగా లేకే..: రజత్‌కుమార్**

మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి కారణం గేట్ల ఆపరేషన్స్ సరిగ్గా లేకపోవడమేనని మాజీ ఐఏఎస్ రజత్‌కుమార్ పేర్కొన్నారు. 2015లో అసెంబ్లీలో కేసీఆర్ ప్రాజెక్టుపై ప్రజెంటేషన్ ఇచ్చి 2016లో ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చారని అన్నారు. బ్యారేజీలలో నీళ్లను ఎందుకు స్టోర్ చేశారని కమిషన్ చీఫ్ ప్రశ్నించారు మూడు బ్యారేజీలలో నీళ్లను లిఫ్ట్ చేసేంతవరకు మాత్రమే స్టోరేజ్ చేస్తున్నామని.. ఎన్నికల కోడ్ వల్ల బ్యారేజీలలో జరిగిన డ్యామేజీలను రిపేర్ చేయలేకపోయామని రజత్‌కుమార్ చెప్పారు. పియర్స్ కుంగిపోవడానికి కారణం ఏంటని కమిషన్ ప్రశ్నించగా... బ్యారేజీ ఫౌండేషన్ కింద ఇసుక కొట్టుకుపోవడంతో పియర్స్ కుంగిపోయాయనే అనుమానం ఉందన్నారు. క్వాలిటీ కంట్రోల్ సరిగ్గా లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందన్న అభిప్రాయం కూడా ఉందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ తరువాత మరమ్మతుల విషయంలో



అధికారుల పాత్ర ఏంటని కమిషన్ ప్రశ్నించింది. 2019 నుంచి 2022 వరకు మూడు సంవత్సరాలు వరుసగా వరదలు వచ్చినా బ్యారేజీలు తట్టుకున్నాయని రజత్ కుమార్ తెలిపారు. మూడు సంవత్స రాలలో ఎక్కడా కూడా ఇలాంటి లోపాలు లేకుండా బ్యారేజీ లు ఉన్నాయన్నారు. నిబంధనల ప్రకారమే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరిగాయన్నారు. బ్యారేజీ వద్ద డ్యామేజ్ జరిగితే ఫీల్డ్ లెవెల్‌లో అధికారులు ఆపరేషన్స్ అండ్ మెయిం టెనెన్స్ ఈఎన్సీ బాధ్యత వహించాలన్నారు. ఎన్డీఎస్ఏ కామెం ట్స్‌పై మాజీ ఐఏఎస్ రజత్ కుమార్ స్పందించలేదు. కార్పొరేషన్ ద్వారా తీసుకున్న లోన్స్ ఆదాయం వచ్చేవరకు ప్రభుత్వమే కట్టాల్సి ఉంటుందన్నారు. విచారణ అనంతరం రజత్ కుమార్ సమాధానాలపై కమిషన్ చీఫ్ హర్షం వ్యక్తం చేశారు. కాగా కాళేశ్వరం విచారణకు మరికొంత అధికారులను పిలిచే అవకా శం ఉందని తెలుస్తోంది. స్మితా సభర్వాల్, రామకృష్ణా రావు, సోమేష్ కుమార్‌ను పిలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# దేశ సంపదను అదానీకి దోచిపెడుతున్నారు

## - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి, డిసెంబర్ 18(వాయిస్ టుడే) దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలు, అవినీతి ఆరోపణలు మరియు మణిపూర్ లో అల్లర్లపై మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో భాగంగా నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి రాజ్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ ఆదానీ కొల్లగొట్టారని, ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయని, కానీ భారత్ లో అరెస్ట్ కాదని ఆయనపై విచారణ జరగదని ఎందుకంటే ఆయన్ని మోడీ కాపాడుతున్నాడన్నారు. ఆదానీపై అమెరికాలో కేసులు నమోదైతే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఆయన మౌనం వీడకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. 75 ఏళ్ళ పాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్టను పెంచిందని అన్నారు. కానీ ఆదానీ ప్రధాని ఇద్దరూ కలిసి దేశం పరువు తీశారని మండిపడ్డారు. వ్యాపారం చేసేందుకు ఆదానీ లంచాలు ఇచ్చారని అమెరికా సంస్థలు తేల్చాయని చెప్పారు. అసలు ఆదానీని కాపాడడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారో ముందు ఆ విషయం తేలాలన్నారు. అదానీ గ్రూప్ కంపెనీల కార్యకలాపాలు, విదేశాల్లో పెట్టుబడులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జెపీసీ) తో విచారణ జరిపించాలని, పారిశ్రామిక రంగంలో ఇలాంటి అనైతిక బంధాలకు, విధానాలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకమన్నారు. పీఎం మోదీ, అదానీ బంధం దేశం మొత్తానికి తెలుసని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి, డిసెంబర్ 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ పరిధిలో హనుమాన్ చౌక్ వద్ద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు మూసాపేట్ టిడిపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాము గౌడ్ వాసు రామారావు బాలరాజ్ గణపతి అప్పన్న పూర్ణ నాగేష్ కమలేష్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాలలో సీసీటీవీలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి




కూకట్ పల్లి : డిసెంబర్ 18(వాయిస్ టుడే) బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేరాల నియంత్రణలో సీసీటీవీలు కీలకంగా వ్యవహరిస్తాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని 120 డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బాలానగర్ పరధిలోని 14 చర్చ్ పాస్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ భద్రతలో భాగంగా ప్రతి చర్చ్ వారు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, అల్లర్లు, గొడవలు ఇతర నేరాలు సులువుగా నియంత్రించ వచ్చునన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని చర్చ్ ప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీస్ ప్రధానకార్యదర్శి ఎన్.వి. రత్నం, బాలానగర్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్వామి, పాస్టర్లు బి. శాంసన్, ఓఎంకే రాజు, జెర్రమయ్య, కె. ప్రసాద్, కె. రాజు, కృప రావు, సుందర్, సందీప్, అలెక్స్, జయప్రసాద్, ఏం. రాజు, విజయరాజు, వై.జి. కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.




అన్నా అంటే..మేమున్నామని ముందుకు వచ్చి..నిరుపేదలకు సహాయ సహకారాలు అందించే సంఘ సేవకులు.. దుబ్బ వెంకట్ రెడ్డి, ముజకరి రవీందర్ ల జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్లో బుధవారం ఉప్పల్ మెట్రో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి ఇరువురికి శాలువాతో సత్కరించి కేకును కట్ చేసి, ఘనంగా వారి జన్మదినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## శబరిమల నుంచి వస్తుండగా రోడ్డు ప్రమాదం

## ఇద్దరు ఆర్ఎంపీల దుర్మరణం




రాజేంద్రనగర్: శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లి తిరిగివస్తున్న హైదరాబాద్ వాసులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు.. కాటేదాన్ వెంకటేశ్వరకాలనీకి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు సీతారాంనాయక్, సావిత్రి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు చరణ్(20) ఎంబీబీఎస్ చదువుతున్నాడు. మాల వేసుకుని ఈనెల 14న తల్లిదండ్రులతో కలిసి శబరిమల బయలుదేరారు. సీతారాంనాయక్ స్నేహితులు, అదే కాలనీకి చెందిన శివకుమార్, కాటేదాన్ బాబుల్‌రెడ్డినగర్ చెందిన మరో ఆర్ఎంపీ పోతన్న(54) వీరితోపాటే కారులో వెళ్లారు. మధ్యలో సీతారామ్‌నాయక్.. భార్య సావిత్రిని అయ్యప్ప కొండకు కాలినడకన వెళ్తున్న బంధువు దగ్గర వదిలేశారు. మిగిలిన నలుగురు స్వామి దర్శనం చేసుకొని 17న సాయంత్రం తిరుగుపయనమయ్యారు. సీతారాంనాయక్ బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు భార్యకు ఫోన్‌చేసి ఆమె ఎక్కడఉందో తెలుసుకున్నారు. మరో రెండుగంటల్లో వస్తామన్నారు. ఇంతలోనే వీరి కారు తమిళనాడులోని తేనీ జిల్లా దేవనానిపట్టి సమీపంలో ఎదురుగా వస్తున్న డీసీఎంను ఢీకొంది. కారు నడుపుతున్న సీతారామ్‌నాయక్, పక్కనకూర్చున్న పోతన్న అక్కడికక్కడే మృతిచెందారు. వెనుక సీట్లో ఉన్న చరణ్, శివకుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు ప్రస్తుతం కోమాలో ఉన్నట్లు సమాచారం. పోతన్నకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.




## జి ఎచ్ ఎం సి టాక్స్‌లను డివిజన్ అభివృద్ధి పనులకు కేటాయించాలి

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ డిసెంబర్ 18( వాయిస్ టుడే): ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద జి ఎచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్పొరేటర్లు ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడా ఎల్.బి నగర్ వసూలు చేసి పన్నులను పాతబస్తీలకే నిధులు మళ్ళించారని ఆగ్రహం వ్యక్తం చేశారు పలుమార్లు కమిషనర్ మేయర్ లకు మొర పెట్టుకోవడం జరిగిందని వాపోయారు కొత్త ప్రభుత్వంలో ఐ ఏ ఎస్ లను జోనల్ కమిషనర్ గా నియమించడం సంతోషంగా భావించాం కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా వచ్చిన నిధులను అధికారులను ఒత్తిడి చేసి మళ్లీ పాత బస్తీలోకి నిధులను దారి మళ్లిస్తూ శివారు ప్రాంతాలైన మన్సూరాబాద్,హయత్ నగర్, నాగోల్,బి ఎన్ రెడ్డి ఇతర డివిజన్లోకి కనీసం పది నెలల నుండి కనీసం ఒక్క స్ట్రీట్ లైట్లు లేదు, నూతన సీ.సీ రోడ్లు వేయలేదని అన్నారు. దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న డివిజన్ ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నామని జోనల్ కమిషనర్ ని వారి కార్యాలయం వెళ్లకుండా అడ్డుకొని నిరసన తెలిపారు.

కార్పొరేటర్ల దగ్గరికి జిహెచ్ఎంసి ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ రావడంతో మేము పడుతున్న ఇబ్బందులను తెలియజేసి దురద గతిన పనులు చేపట్టాలని లేనియెడల మా బిజెపి కార్పొరేటర్లందరం మీ చాంబర్లోనే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. సమస్యలను తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బిజెపి కార్పొరేటర్లు వంగ మధుసూదన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,రంగా నర్సింహా గుప్తా,నాయకోటి పవన్, కళ్లెం నవ జీవన్ రెడ్డి,లచ్చి రెడ్డి, ఆకుల శ్రీవాణి,చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరం

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, డిసెంబర్ 18(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ కి చెందిన పోనుగొంటి నర్సింహారావుకు వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.33 లక్షల మూడు వేలు ఆర్థిక సహాయాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చెక్కును బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు. ఈ మేరకు ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు... బాధిత కుటుంబ సభ్యులు ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాసీం మరియు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీలలో మహిళలకు ఇబ్బందికరంగా ఉన్న వైన్ షాపును తొలగించాలి

### ఎక్సైజ్ అధికారులకు అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు

కూకట్ పల్లి, డిసెంబర్ 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ వైన్స్ షాప్ 10ను తక్షణమే తొలగించాలని నవయువక యూత్ అసోసియేషన్ సభ్యులు బాలానగర్ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గత నెలలోనే ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మామూళ్ళ మత్తులో మునిగి నిర్వాహకులకు వంత పాడుతూ స్థానికుల ఇబ్బందులను పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఈ మేరకు వైన్స్ నిర్వాహకులు ఓ ఇంటి ఒక ఇంటి నెంబర్ మీద పర్మిట్ తీసుకొని నిబంధనలు తుంగలో తొక్కి దానికి ఆనుకుని ఉన్న నివాసయోగ్యమైన ఇంటిలో అదనంగా పర్మిట్ రూం నిర్వహిస్తున్నారని నవయువక యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా మందుబాబులు మద్యం సేవించి స్థానికంగా ఉండే స్థానిక మహిళలను అసభ్యకరమైన పదజాలంతో దూషించడమే కాకుండా నివాస స్థలాల వద్ద బహిరంగ మూత్రవిసర్జన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోలేని ఎడల ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లి పెద్ద ఎత్తున చర్యలకు తిగుతామని హెచ్చరించారు.



## మౌలాలి కుర్రాడు.. ఆర్మీలో మెరిశాడు



హైదరాబాద్: చిన్నప్పటి నుంచి దేశభక్తి కలిగిన రతిన్ బాతుల నరసింహారావు దేశ సేవే లక్ష్యంగా సైన్యంలో ప్రవేశించాలని కలలు కన్నారు. డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీకి ఎంపికై ఇటీవలే విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని లెఫ్టినెంట్ ఆఫీసర్‌గా సైన్యంలో చేరారు. వీరి బ్యాచ్‌లో 491 మంది ఉండగా తెలంగాణ నుంచి ఇతనొక్కడే ఎంపికయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే కార్పొరేట్ కంపెనీలో కొలువు సాధించడం, విదేశాలకు వెళ్లి మంచి జీవనశైలితో స్థిరపడాలని కోరుకునేవారే ఎక్కువ. కానీ రతిన్ ఇందుకు భిన్నంగా కార్పొరేట్ కొలువు వదులుకుని దేశ రక్షణ కోసం సైన్యంలో చేరాలని పట్టుబట్టి సాధించారు. ఒకసారి విఫలమైనా మళ్లీ ప్రయత్నించి కలను నిజం చేసుకున్నారు. వేతనం కంటే దేశానికి సేవ చేయడమే తనను సైన్యంలోకి వెళ్లేందుకు ఎక్కువ పురిగొల్పిందని ఆయన చెప్పారు. ఎన్‌సీసీతో బీజం... సికింద్రాబాద్ మౌలాలీలో పుట్టిన రతిన్ బీఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్న తన తండ్రి ఉద్యోగరీత్యా ముంబయిలో పెరిగారు. అక్కడే ఆరో తరగతి వరకు చదివారు. అక్కడి నుంచి పుణెకు బదిలీ కావడంతో రెండేళ్ల పాటూ హైదరాబాద్‌లో అమ్మతో పాటూ ఉన్నారు. ఆ సమయంలో 7, 8వ తరగతి హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో చదివారు. అమ్మ కల్పనారావు ప్రోత్సాహంతో ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్‌లో చేరారు. ఆ తర్వాత మళ్లీ ముంబయి వెళ్లి అక్కడే ఇంటర్, ఇంజినీరింగ్ పూర్తిచేశారు. ఇంజినీరింగ్ మూడో ఏడాదిలో ఉన్నప్పుడే ఎయిర్‌ఫోర్స్‌లో చేరేందుకు ప్రయత్నించారు. ఇంటర్వ్యూల దాకా వెళ్లినా ఎంపిక కాలేదు. నిరాశ చెందకుండా ఇంజినీరింగ్ పూర్తి చేసి ఏడాది పాటూ కేపీఎంజీలో డిజిటల్ అనలిస్ట్‌గా పనిచేశారు. ఇంజినీరింగ్‌లో 80 శాతానికి పైగా మార్కులు సాధించిన అభ్యర్థులకు టెక్నికల్ గ్రాడ్యుయేషన్ కోర్స్(టీజీసీ)లో ప్రవేశం కల్పిస్తారు. అలా రతిన్ ఇండియన్ మిలటరీ అకాడమీలో శిక్షణ విజయవంతంగా పూర్తిచేశారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి



ఇబ్రహీంపట్నం: ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అప్పులపాలై ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రామకృష్ణ కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామానికి చెందిన చెనమోని శివలింగం (28) కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. డబ్బులు పోగొట్టుకొని అప్పులపాలయ్యాడు. ఈనెల 15న డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించగా తీవ్ర గాయాలయ్యాయి. అతడిని కుటుంబ సభ్యులు ఉస్మానియాలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం శివలింగం మృతి చెందాడని ఎస్ఐ రామకృష్ణ చెప్పారు.

# రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి

### కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి

### సానుకూలంగా స్పందించిన గడ్కరీ

### మానేరుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరిన బండి



కరీంనగర్, డిసెంబర్ 18( వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికితీసుకొచ్చారు. ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచారు. ప్రధానంగా కేశవపట్నం నుండి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు. అట్లాగే చొప్పదండి మండలం అర్నకొండ నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు,ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావూపేట ఖాజీపూర్ ( కి.మీ2/0-2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకుగాను రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

## సాక్షాత్తు అంబేద్కర్ ఆశ్చర్యపోతున్నాడు



### రైతులకు బేడీలు వేసిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీది.

### దొంగే దొంగ అని మొత్తుకున్నట్లుంది: పులి ఆంజనేయులు గౌడ్

కరీంనగర్ డిసెంబర్ 18( వాయిస్ టుడే): గత బారాస ప్రభుత్వ పాలనలో 2017 లో ఖమ్మం జిల్లాలో ఎండుమిర్చి రైతులకు బేడీలు వేసి దేశవ్యాప్తంగా విమర్శలు ఎదుర్కొన్న దొంగ పార్టీ టిఆర్ఎస్ అని,ఆరోజు రైతులు మద్దతు ధర అడిగినందుకుగాను మార్కెట్ సాక్షిగా రైతులకు బేడీలు వేసి ఈడ్చుకు పోయింది టిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్చిపోయారా అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ టీఆర్ఎస్ ఎంఎల్ఏ లు నాయకులను ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ నాయకులు అందరూ మండలాలలో బిఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పించడం అనేది సిగ్గుచేటు అని, నిజంగా అంబేద్కర్ బ్రతికి ఉంటే ఆశ్చర్యపోయేవారు ఎందుకంటే దొంగే దొంగ అని అరచినట్లుగా టిఆర్ఎస్ పార్టీప్రవర్తన ఉంది అని అన్నారు. గత నెలలో లగచర్లలో ఏం జరిగిందో తెలంగాణ ప్రజానీకానికి అంతా తెలుసు ఆరోజు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ను టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సురేష్ అనే నాయకుడు కావల్సుకుని సర్వేకి వెళ్ళిన కలెక్టర్ ని ఊర్లోకి తీసుకెళ్లి అత్యంత దారుణంగా దాడి చేయడం తెలంగాణ సమాజంతో పాటు దేశవ్యాప్తంగా చూశారు అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ని నడిరోడ్డు మీద ఉరికిస్త ఉంటే టిఆర్ఎస్ పార్టీ నాయకుల కళ్ళు ముసుకున్నారా? కలెక్టర్ మీద దాడికి బాధ్యుడు సురేష్ అనే టిఆర్ఎస్ నాయకుడు కాదా? అధికారుల మీద దాడి చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేస్తే రైతులను ఉసిగొల్పి సంకెళ్లు వేశారని నిందిస్తారా? రైతుల పాలిట కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు చిత్తశుద్ధితోనే ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పది నెలలలోపే రెండు లక్షల రుణమాఫీ చేస్తే టిఆర్ఎస్ పార్టీకి నచ్చట్లేదా? మీరిచ్చే 12వేలకు బదులు 15 వేల రూపాయలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పు? ఉచిత కరెంట్ ఇవ్వడం తప్ప ఎరువుల ధరలు తగ్గించడం తప్పు? వీటన్నింటికీ టిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కేటీఆర్ హరీష్ రావు సమాధానం చెప్పాలి అన్నారు. 10 సంవత్సరాల చీకటి పాలన చీల్చుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే కళ్ళు ఊర్వలేని మీరు అసెంబ్లీలోకి నల్ల చొక్కలతో బేడీలతో వస్తారా? గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రైతులకు మీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి? కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొత్త డ్రామాలకు తెర తీస్తున్నారు. తెలంగాణ సమాజమంతా మీ డ్రామాలని గమనిస్తున్నారు అతి త్వరలోనే మీకు తెలంగాణ సమాజం సరైన సమాధానం ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వరహాల చారి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## ఆటలతో ఉన్నతమైన స్థానంలో ఉంటారు

### సీఎం కప్ వాలీబాల్ లో జిల్లాస్థాయి ద్వితీయ స్థానం సాధించిన ఆకునూరు విద్యార్థులను అభినందించిన ఎంఈఓ కొమ్మెర శ్రీనివాసరెడ్డి

సైదాపూర్(వాయిస్ టుడే)ఆటలలో రాణిస్తే ఆటలతో ఉన్నతమైన స్థానంలో ఉంటారని ఎంఈఓ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో బుధవారం వాలీబాల్ జిల్లా స్థాయి ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను ఎంఈఓ కొమ్మెర శ్రీనివాసరెడ్డి అభినందించారు. వాలీబాల్ క్రీడాకారులకు పార్టిసిపేషన్ మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆటలపై ఆసక్తి ఉన్నవాళ్లు కేవలం ఆటల పోటీలు ఉన్నప్పుడు మాత్రమే కాకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రాక్టీస్ చేయాలని అన్నారు. సిరాజ్ కేవలం పదవ తరగతి మాత్రమే చదివి అంతర్జాతీయ క్రికెట్లో రాణిస్తున్నారని క్రీడాకోటలో డీఎస్పీగా ఉద్యోగం చేస్తున్నారని అన్నారు. నిష్ణాతులైన క్రీడాకారుల చరిత్రను వారిని తయారుచేసిన కోచ్ ల గురించి చదవాలని అన్నారు. ఉద్యోగ నియమాకాలలో క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్ ఉంటుందని అన్నారు. క్రమశిక్షణ మంచి ఆహారపు అలవాట్లు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు ఆటలు ఉంటే మీకు తిరుగు లేదని అన్నారు. రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు. ఫిజికల్ డైరెక్టర్ గిరుమల్ల నిర్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి బయాలజీ ఫోరం మండల అధ్యక్షుడు బైరీ సుధాకర్ ఫిజికల్ డైరెక్టర్ గిరుమల్ల నిర్మల ఉపాధ్యాయులు హన్మ%శీ%డ్ల భాస్కర్ గోదారి సమ్మయ్య గూడూరి రవీందర్ రెడ్డి హరియా పిల్లి చిరంజీవి నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు

సీఎం కప్ వాలీబాల్ లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు బాలుర విభాగంలో రాయిశెట్టి రాహుల్ బాలికల విభాగంలో పొడిసెట్టి సంజన షేక్ జుబేదా దుబ్బ పూజితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## దేశ ప్రగతిలో బిజెపి పాత్ర కీలకం

### గ్రామాలలో బిజెపి బలోపేతం చేద్దాం...

### కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

చిగురుమామిడి, డిసెంబర్ 18 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో బుధవారం భాజపా మండల ఎన్నికల అధికారి జనగామ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో 147,148,150,151 బూత్ లకు ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకెళ్ళడానికి బిజెపి కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలబడాలని చెప్పారు. నరేంద్ర మోడీ దేశం అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని రంగంపాల్ రెడ్డి అన్నారు. గ్రామాలలో బిజెపిని బలోపేతం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండగా నిలిచి ప్రతి ఒక్కరూ గ్రామాలలో బిజెపి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. తద్వారా బూత్ కమిటీలలో సరైన నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, బిజెపి నాయకులు గునుకుల మధుసూదన్ రెడ్డి, భీమర లక్ష్మణ్, రఘు, కొంకటి లక్ష్మణ్, కూన ముత్తయ్య, పోచయ్య, సంపత్, మోహన్, శ్రీనివాస్, అజయ్, వంశీ, చారి, రాజిరెడ్డి, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

### ఆదేశించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ): నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని మిల్లర్లు, రెవిన్యూ, సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 2023-24 వానాకాలం పంట కింద 80 వేల 903 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీకు గాను 69 వేల 592 మెట్రిక్ టన్నుల రైస్, యాసంగి పంటకు సంబంధించి 14 వేల 757 మెట్రిక్ టన్నుల ధాన్యం డెలివరీకు గాను 7 వేల 743 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ చేయడం జరిగిందని, వానాకాలం, యాసంగి కలిపి జిల్లాలోని రైస్ మిల్లర్లు మరో 18 వేల 324 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరి చేయాల్సి ఉందని, వీటిని ప్రభుత్వ నిర్థేశిత గడువులోగా అందించాలని అన్నారు.

నాణ్యత లేని ధాన్యం ఉంటే రైస్ మిల్లులు తీసుకోవద్దని, అంతే తప్ప ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన రైస్ పండుతుందని అన్నారు. ధాన్యం తూర్పార పట్టాల్సిన అవసరం ఉంటే తప్పనిసరిగా చేస్తామని, తూర్పార పట్టకుండా రైస్ మిల్లులకు ధాన్యం తరలిస్తున్న కొనుగోలు కేంద్రాల వివరాలు అందించాలని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా సంబంధించి ఏ వాహనాలు ఏ సెంటర్ కు, రైస్ మిల్లులకు అలాట్ చేస్తున్నామో పక్కా సమాచారం ఉండాలని, రైస్ మిల్లర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి, రవాణా కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేస్తూ రవాణా ఇబ్బంది కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్.ఐలు, అధికారులు పాల్గొన్నారు.



## హమాలీలను ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేయాలి చేయాలి

ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే) రాష్ట్రంలో లక్షలాదిమంది హమాలీలు పనిచేస్తున్నారని వారికి ఎలాంటి చట్టాలు వర్తించటం లేదని వారికి ఇళ్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ పిల్లాలను చదివిస్తూ రెక్కలుగా ముక్కలు చేసి కుటుంబాన్ని పోషిస్తున్న పరిస్థితి హమాలి కార్మికులది వారికి ఇందిరా మ్మ ఇండ్ల ఇవ్వాలని అర్హులైన హమాలీలను ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసి వారికి ఐదు లక్షల రూపాయల స్కీం ఇవ్వాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మరియు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ పుల్లారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పై వారు పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసర రేట్లు పెరుగుతున్నది కానీ హమాలీ ల రేట్లు మాత్రం పెరగడం లేదు హమాలీలను వెట్టిచాకిరి కి ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితి నేడు కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వారిని గుర్తించి రాష్ట్రంలో ట్రాన్స్పోర్ట్ గానీ కూరగాయలు ఎగుమతి దిగుమతి గానీ రైస్ ఎగుమతి గాని చేసేదాంట్లో కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి హమాలీలను పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యైన ఇప్పటికైనా వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకొని వారికి కూడా ఖాళీ స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు స్కీమును అమలు చేసే విధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బొమ్మకంటి రమేష్ శ్రీను తిరపయ్య శోభన్ యం నాగేశ్వరరావు వి సత్యం సీతాయ్య పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లాస్థాయి విజేతగా మధిర విద్యార్థులు

మధిర,డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ) సీఎం కప్ పోటీల్లో కబడ్డీ బాలికల విభాగంలో మధిర మున్సిపాలిటీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సీఎం కప్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో వివిధ స్థాయిలలో జరుగుతున్న క్రీడా పోటీల్లో భాగంగా నిన్న జరిగిన ఖమ్మం జిల్లా స్థాయి పోటీలలో మధిర మున్సిపాలిటీ కబడ్డీ బాలికల జట్టు జిల్లాస్థాయి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా మధిర మున్సిపాలిటీ కబడ్డీ బాలికల టీం కెప్టెన్ బానోత్ శిరీష, క్రీడాకారులను మరియూ వ్యాయామ ఉపాధ్యాయుల బొందిలి చైతన్య, మాధవరావు లను మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు, మండల తాహసీల్దార్ రాంబాబు, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ లు అభినందిస్తూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక వికాసానికి దోహదపడతాయి అన్నారు. మడుపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయుల శ్రీమతి నండూరి విజయ , తోట నరసింహారావు లు మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజేతగా నిలపడంలో పాఠశాలల విద్యార్థుల ప్రతిభ కొనియాడదగినదన్నారు. రాష్ట్రస్థాయి పోటీల కోసం మున్సిపాలిటీ నుండి భానోత్ శిరీష, భూక్య శ్రావణి, కనకపుడి కావేరి ఎంపిక కావటం హర్షనీయమన్నారు. పాఠశాల విద్యార్థుల రాణింపులో, చక్కటి శిక్షణతో కీలకపాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.



## న్యూ లక్ష్మీపురంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ముదిగొండ మండలం డిసెంబర్ 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘు రామ రెడ్డి చొరవతో ముదిగొండ మండల పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి దేవరపల్లి అనంత రెడ్డి సిఫారసుతో న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య ,4వ వార్డు మెంబర్ బట్టు లక్ష్మీ చేతుల మీదుగా బాధితురాలు మందా అలివేలు కి 39,000/- రూపాయలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని బాధితురాలికి అందజేశారు. వారి వెంట వార్డు మెంబర్ సయ్యద్ రఫీ,పెద్దపొంగు ముత్తయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఖాసీం బాబు,గడ్డం బాబు, పేరం పార్వతి,ఊరుకొండ రాజు,కొట్టే శ్రీను,పూజల యాదగిరి,రిజ్వాన్, ప్రశాంత్,బసవయ్య, మార్తి సురేష్,వాకదాని రాంబాబు,గండు సురేష్, మళ్ళ నరసింహారావు,మహ్మద్ పాషా, ఐఫ్,తదితరులు ఉన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాల ప్రారంభ సభను జయప్రదం చేయండి: మొహమ్మద్ సలాం



ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ): భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యలని, పెద్దఎత్తున కార్మికులు, కర్షకులు, కదిలి రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం విజ్ఞప్తి చేశారు. ఈ రోజు స్థానిక పాత రైతుబజార్ సెంటర్లో విధి వ్యాపారుల సమావేశం జరిగింది సలాం మాట్లాడుతు ఈ నేల 26వ తేదిన ఉదయం ప్రదర్శన, భక్తరామదాసు కళక్షేత్రం లో ఉత్సవాల సభ జరుగుతుందని, కార్యక్రమం జయప్రదం కోసం ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో సహా కదిలి రావాలని సలాం కోరారు సిపిఐ పార్టీ ప్రజలకు నిత్యం అండగ వుండే పార్టీ అని ప్రజల పక్షన పేదల పక్షన నిరంతరం పోరడుతూ వస్తుందని ప్రజల నాడి ప్రజా వాణి అంటే సిపిఐ అని సలాం అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, చానా, జ్వల నర్సింహారావు, కార్ల రాజు, లాలు, కందకూరి కృష్ణవేణి, ఆదిలక్ష్మి, యోబు, అనిల్ సింగ్, తదితరులు పాల్గున్నారు.

## ఎన్టీఆర్ అభిమానులు నిరసన కార్యక్రమం



ఖమ్మం,డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ) ఎన్టీఆర్ ఘాటును తొలగించి అసెంబ్లీ సముదాయాలు కట్టాలి అనే వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఖమ్మం జిల్లాలోని ఎన్టీఆర్ అభిమానులు మొత్తం కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలతో పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘనంగా ఎన్టీఆర్కు నివాళులర్పించరు.ఎన్టీఆర్ అభిమాన నాయకులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అసెంబ్లీలి ని కట్టాలని అన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాని కేతినేని హరీష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అనే అతను ఒక యుగ పురుషుడని పేదవారి పెన్నిధి అని అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువచేస్తూ ప్రజలకు గుండెల్లో నిలిచిన నాయకుడని అంతేకాకుండా కూడు,గుడ్డ,నీడ కోసం ప్రజల్లో అనునిత్యం ఉంటూ ప్రజల గుండెల్లో నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని మండిపడ్డారు.తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గే నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడు కాదు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత శిఖరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు మందవరపు సుధాకర్, మీగడ రామారావు, మోతవరపు సుధాకర్, చింత నిప్పు లినాగేశ్వరరావులినాగండ్ల లక్ష్మణ్, కన్నేటి పృథ్వి, కూచిపూడి జై,, బోడిపూడి రవి, చల్లగుండ్ల రమేష్, తాళ్లూరి నారాయణరావులి , నర్రాపునేని శంకర్, తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ ( ఎం ) జిల్లా మహాసభ

## ఒకే ఎన్నికతో ఏకపార్టీ పాలన.. ప్రజాస్వామ్య విరుద్ధం

## రాష్ట్రంలో ప్రజాపాలనంటూనే నిర్బంధాలు




సత్తుపల్లి, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ) బీజేపీ దేశాన్ని ముక్కలు చేసే శక్తి... కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరిచి విధ్వంసం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల కోసమే నాలుగు లేబర్ కోడ్ లు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ మోరంపూడి పుల్లారావు నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు ప్రసంగించారు. దేశ సమైక్యతకు బీజేపీ ముప్పు పరిణమించింది అన్నారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ఏక పార్టీ పాలన వస్తుందని, దేశ రాష్ట్రాల్లో ఒకే పార్టీ.. అదీ బీజేపీ మాత్రమే ఉండేలా కుట్ర చేస్తుందని చెప్పారు. ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే విధానాలను బీజేపీ తీసుకొస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచి ధ్వంసం చేసే కుట్రలకు పూనుకుంటోందని తెలిపారు. మతతత్వ, హిందుత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నం కొనసాగుతోందని తెలిపారు. ప్రజాస్వామిక, లౌకిక, సామాజిక, సమైక్య, సోషలిస్టు విధానాలపై దాడులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులు దోచుకోవడానికి వీలుగా నాలుగు లేబర్ కోడ్ ల తో పాటు మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని తెలిపారు. రైతాంగం గిట్టుబాటు ధర చట్టానికి ముందుకు రాని బీజేపీ... రైతాంగ కౌన్సిల్ ద్వారా తిరిగి నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జీఎస్టీ తరహాలో నల్ల చట్టాలు భారం కాబోతున్నాయని, పంట ధర నిర్ణయం రైతాంగం చేతుల్లో లేకుండా పోతుందని హెచ్చరించారు. పనికి ఆహార పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర సాగుతుందన్నారు.

బడుగు బలహీన వర్గాల హక్కులు హరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. భారతీయులను మతాల ఆధారంగా విభజించే కుట్ర బీజేపీ చేస్తోందన్నారు. ఈ దేశంలో ఉండాలంటే హిందువు లేదా హిందువుకు విధేయుడై ఉండాలనే విధానాన్ని ముందుకు తీసుకొస్తోందని తెలిపారు. దేశభక్తి, దేశ సమైక్యతకు కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా ముప్పు తలెత్తనుందని హెచ్చరించారు. ప్రార్థన మందిరాల పరిరక్షణ చట్టం ను కాదని మసీదులను కూలగొట్టి దేవాలయాలను నిర్మించే సంస్కృతి ముందుకు వస్తోందని తెలిపారు. మైనార్టీ, దళితులపై కక్ష తీర్చుకునే పనికి పూనుకుంటోందన్నారు. యువతకు విద్యా, ఉద్యోగం, వృద్ధులకు పెన్షన్ హక్కులు ఉండాలని కోరారు. రాష్ట్రాలకు జాతీయ ఆదాయంలో 50 శాతం వాటా ఉండాలన్నారు.

### తిట్లపైనే దృష్టి... ప్రజా సమస్యలపై లేదు: తమ్మినేని వీరభద్రం

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పరస్పరం తిట్టుకోవడం తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజాస్వామ్యం పేర ఏడో గ్యారెంటీ ఇచ్చిన సీఎం నిర్బంధాలను యథాతథంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ తరహా లోని ఇప్పుడు కూడా మంత్రులు, ముఖ్యమంత్రి పర్యటన ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీల నేతలను అరెస్టు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. లగచర్ల విషయంలో సీపీఐ (ఎం) బృందం హెచ్చరిక నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కు తగ్గినట్లు చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ తో సమస్యలను పక్కదోవ పట్టించే చర్యలు కొనసాగుతున్నాయి తప్ప.. పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ. 15,000 ఇస్తామన్న ప్రభుత్వం ఉన్న రూ.10 వేలను కూడా ఇవ్వటం మానేసిందన్నారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే విషాన్ని నియంత్రించకుండా మూసీ ప్రక్షాళన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రేవంత్ ను కేసీఆర్, కేసీఆర్ ను రేవంత్ లేకుండా చేస్తే అభ్యంతరం లేదు కానీ ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేస్తే జనం సహించబోరన్నారు. ఏడాది పాలనలో హామీలు అమలు చేయక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, వాగ్దానాలు చేసేటప్పుడు రాష్ట్రం రూ. 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న విషయం తెలియదా? అని సీఎంను తమ్మినేని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చించేందుకు ప్రతిపక్షాలను పిలిచి మాట్లాడిన సీఎంకు గ్రూప్-1, మూసీ, హైడ్రా వంటి కీలక అంశాలను ఎలా వదిలేస్తారని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల బలం సీట్లలో లేదు గుండె ధైర్యం లో ఉందన్నారు. లగచర్లలో ఫార్మాసిటీ రద్దు సీపీఐ (ఎం) పర్యటన ద్వారా సాధించామన్నారు. పదవి నీడ లాంటిది.. మళ్లీ ఎర్రజెండాకు మంచి రోజులు రానున్నాయని, శ్రీలంక ఉదంతాన్ని వివరించారు. మూడు వారిన వృక్షాలు, ఆకురాల్చిన చెట్లు చిగుర్లు తొడిగిన మాదిరిగానే కమ్యూనిస్టులు మళ్ళీ పుష్పిస్తారనే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబు పిలుపునిచ్చారు.

### సత్తుపల్లి అరుణవర్ణం

మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న రావి వీర వెంకయ్య భవనం పార్టీ డివిజన్ కార్యాలయం నుంచి నిర్వహించిన ప్రదర్శనతో సత్తుపల్లి అరుణ వర్ణ శోభితంగా మారింది. 600 మందికి పైగా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఎరుపు రంగు దుస్తులతో నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. కోలాట నృత్యాలు, డప్పుల దరువుతో సాగిన ర్యాలీ అగ్రభాగాన తమ్మినేని, రాఘవులు, సాయిబాబు, బి. వెంకట్, పాలడుగు భాస్కర్, నున్నా నాగేశ్వరరావు, సోమయ్య, బుగ్గవీటి సరళ తదితరులు ముందు నడిచారు. బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సిద్ధారం రోడ్ లోనే లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) జెండాను పార్టీ సత్తుపల్లి డివిజన్ మాజీ కార్యదర్శి తాత భాస్కరరావు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల కాలంలో మృతి చెందిన అమరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేశారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. సభ ప్రారంభానికి ముందు పార్టీ జిల్లా కార్యవర్గాన్ని రద్దు కోరుతూ నున్నా నాగేశ్వరరావు ఓటింగ్ నిర్వహించారు. వక్తలు, వివిధ కమిటీల బాధ్యులను వేదిక మీదికి ఆహ్వానించారు. పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సహా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తదితరులకు అమరులకు నివాళులు అర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా.. ప్రతినిధులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాయుడు వెంకటేశ్వరరావు స్వాగత ఉపన్యాసం చేశారు. రాష్ట్ర పరిశీలకుల ప్రసంగాల అనంతరం నున్నా నాగేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సభలో పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శివర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, మూడ్ శోభన్, పి.నాగరాజు, జిల్లా నాయకులు వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మోరంపూడి పాండురంగారావు, చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు, సెక్షన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ): ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ లో భోజనశాల, ముఖ్య ప్రణాళిక అధికారి, రెవెన్యూ విభాగాలు, హౌసింగ్ సెక్షన్, లేడీస్ లాంజ్, స్ట్రాంగ్ రూం లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ సమస్యలపై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపిగ్గా వింటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

కలెక్టరేట్ లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల గదిని పూర్తి స్థాయిలో వినియోగించాలని కలెక్టర్ అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు. హౌసింగ్ సెక్షన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, నిరుపేదలైన లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు. మనం అధికారులుగా ఉన్న సమయంలో పేదలకు సహాయం చేయాలనే దృక్పథంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అధికారులు పాల్గొన్నారు.



## వైభవంగా సాగుతున్న తిరుప్పావై ప్రవచనాలు

ఖమ్మం ,డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ) ధనుర్మాసం సందర్భంగా ఖమ్మం బ్రాహ్మణ బజార్ లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం లో తిరుప్పావై దివ్య ప్రవచనాలు జరుగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల బదరీ నారాయణా చార్యుల చే నిర్వహించ బడుచున్న తిరుప్పావై దివ్య ప్రవచనాలు విశేషంగా భక్తులును ఆకట్టు కుంటున్నాయి. ప్రతి రోజు ఉదయం ఈ ప్రవచన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రవచనాలు వింటున్నారు.దేవస్థానం వారు భక్తులకు తీర్థ ప్రసాద వినియోగములకు చక్కటి ఏర్పాట్లు చేసినారు.

## అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠినమైన చర్యలు : సీఐ మురళీ



ముదిగొండ మండలం డిసెంబర్ 18 వాయిస్ టుడే : బుధవారం ఉదయం ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ మురళి ఉత్తర్వుల ప్రకారంగా యస్.ఐ గజ్జెల నరేష్ తన సిబ్బందితో కలిసి సువర్ణాపురం క్రాస్ రోడ్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా గంధసిరికి చెందిన ఏడుగురు ట్రాక్టర్ డైవర్లు వారి ట్రాక్టర్లతో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా వారిని పట్టుకుని, ఏడు ఇసుక ట్రాక్టర్ లను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి ట్రాక్టర్ డ్రైవర్లు అయిన షేక్ యాకుబ్, షేక్ చాంద్ పాషా, షేక్ అబ్దుల్ కరీం, షేక్ చిన్న బాబా, షేక్ మదార్ సాహెబ్, పెనుగొండ గోపి, మర్రి అరుణ్ కుమార్ , ఓనర్లు షేక్ యాకుబ్ అలీ, షేక్ చాంద్ బీ, వాచేపల్లీ శ్రీనివాస రెడ్డి లు మొత్తం పది మంది పైన కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే ముదిగొండ మండలంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ముదిగొండ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ.మురళీ ఇసుక అక్రమ రవాణాదారులను హెచ్చరించారు.

## వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ): వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు మహిళా మార్ట్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు.

మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు. మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ): పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, హాస్టళ్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు 250 లబ్ధిదారుల ఎంపిక, వివిధ అంశాల్లో అధికారులు బాగా పని చేశారని కలెక్టర్ అభినందించారు. పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు వచ్చే సమయం కంటే ముందే స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటులో భాగంగా పాడి పశు వుల యూనిట్ల గ్రౌండింగ్ కోసం ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు సంబంధిత కార్పొరేషన్ కు అందజేసి సబ్సిడీ, బ్యాంకు లింకేజ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఇందిరా మహిళా డెయిరీ కు ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటుకు రూల్స్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలోని ఇతర కో-ఆపరేటివ్ సంస్థలతో కంపేర్ చేసుకుని ఎలా ఉండాలో ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చలికాలం నేపథ్యంలో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని, దోమ తెరలు, చలికాలంలో విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, బ్లాంకెట్స్ అందుబాటులో ఉంచాలని, స్నానానికి వేడి నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, సురక్షిత త్రాగు నీరు సరఫరా కోసం ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, డ్రైనేజీ మరమ్మత్తు ఏదైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహారం అంశంలో చిన్న పొరపాటు జరిగినా తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని, ఆహార భద్రత, స్టోరేజి వంటి అంశాలలో చిన్న తప్పు కూడా జరుగవద్దని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ కి సంబంధించి 500 పాడి పశువులను 250 యూనిట్లు గా గ్రౌండ్ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు లక్షా 40 వేల రూపాయల సబ్సిడీ , 60 వేల బ్యాంకు లింకేజీ రుణం మంజూరు చర్యలు తీసుకున్నామని అన్నారు. మండల కేంద్రాల్లో బి.ఎం.యూ. ఏర్పాటు కోసం టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అన్నారు. జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలో ఏ వసతులు లేవో పరిశీలించి, ఆక్కడ ఉన్న నిధులతో కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరుద్దీన్, టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ డి.ఈ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకాలు

### కలెక్టర్ బి.సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా వైట్ టుడే రామగిరి కార్తీక్ డిసెంబర్ 18:సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను,వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ... కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, ఎం.డి.జబ్బార్, ఎం.డి.ఇక్బాల్, దిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం

### రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత ఎడ్ల రాజు..



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 18: కామారెడ్డి జిల్లా టేక్రియాల్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజు వారి కుమార్తె ఎడ్ల జ్ఞాన శ్రీ జన్మదిన సందర్భంగా రక్తదానం ఎంతో అభినందనీయమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎడ్ల రాజు ఓ నెగటివ్ రక్తం కలిగిన రక్తదాత అని చాలా సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని,అదేవిధంగా ఈ రోజు తన కుమార్తె ఎడ్ల జ్ఞాన శ్రీ జన్మదినము సందర్భంగా రక్తదానం చేయడం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు,వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. రక్తదానానికి మించిన దానం ప్రపంచంలో మరొకటి లేదని రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మంచి మనసుతో రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదాత ఎడ్ల రాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం,చంద్ర గౌడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది జీవన్, వెంకటేశ్ లు పాల్గొనడం జరిగింది.



## ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 18: ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామా రెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ళ సర్వే కు సంబంధించిన యాప్ లో లబ్ధిదారురాలు యొక్క సమాచారం, ప్రస్తుతం ఇంట్లో నివసిస్తున్న ఫోటో, భూముల వివరాలు, కుటుంబ వివరాలు, వితంతువులు, దివ్యాంగులు ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ 20 నుండి 30 ఇండ్ల వరకు సర్వే చేయాలని తెలిపారు. సర్వే పనులను వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఎలక్ట్రికల్ వాహనాలకు బ్యాటరీలు అందజేత

భద్రాచలం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే): భద్రాచలం పట్టణం లోని ఇరువురు దివ్యాంగురాల్లు కు సమాచారం అనే వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యం లో బుధవారం ఆర్థిక చేయూత అందించారు. తెల్లప్రగడ శేష కుమారి, నల్లబోతుల రాణి లకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం త్రీ వీలర్ ఎలక్ట్రికల్ వాహనాలను పంపిణీ చేసింది. పంపిణీ చేసిన రెండు నెలలకే బ్యాటరీస్ కాలిపోయి నిరుపయోగం గా ఉన్నాయి. ఆర్థిక స్తోమత లేనందున వారు కొత్త బ్యాటరీలు కొనుక్కోలేక వాహనాలు మూలనబడ్డాయి. దీంతో దివ్యాంగురాలు వాహనాలు లేక బయటకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సమాచారం వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్) గ్రూపులో తెలిపారు. దీనికి స్పందించిన గ్రూప్ లోని సభ్యులు 15 వేల రూపాయలు ను ఆర్థిక చేయూత గా అందించి మానవత్వం ను చాటుకున్నారు. ఆ నగదుతో 4 కొత్త బ్యాటరీలు కొనుగోలు చేసి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ లో ఇరువురు వికలాంగులకు అందించారు. ఈ కొత్త బ్యాటరీలను చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్, ప్రముఖ వ్యాపారవేత్త యశోద నగేష్ తెల్లప్రగడ శేష కుమారి, నల్లబోతుల రాణి లకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు, యశోద పరివర్తన వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ వాల్మీకి, కోకిరాల రవి, మీసాల గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఏ విధానం వెనుక ఎవరి ప్రయోజనం దాగుందో గమనించండి

### ఐక్యతా పోరాటం నినాదమే కార్మిక వర్గానికి రక్షణ కవచం





ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ): భారతదేశంలో పాలకవర్గ ప్రభుత్వాలు అవలంబించే విధానాలను, చేస్తున్న చట్టాలను,వాటి మూలంగా విశాల ప్రజానీకం,కార్మికులు,కర్షకులు అనుభవించే సమస్యలను కార్మికవర్గం నిశితంగా గమనించాలని,అంతిమంగా ఏ విధానాల అమలు వెనకాల ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో పరిశీలించి ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలను బలపరచాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం మణుగూరు లోని దంతులూరి నరసింహరాజు మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) కరీంనగర్ జోనల్ స్థాయి నాయకత్వ శిక్షణా తరగతులలో రీజియన్ అధ్యక్షులు బాణాల రాంబాబు ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా "ప్రస్తుత రాజకీయ పరిస్థితులు" అనే అంశంపై ఏజే రమేష్ బోధిస్తూ, భారతదేశ రైతాంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన చారిత్రాత్మక రైతాంగ పోరాటం, అదేవిధంగా భారత కార్మిక వర్గానికి అంతో ఇంతో అనుకూలంగా ఉన్న కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లుగా రూపొందించడం పట్ల దేశవ్యాప్తంగా కోట్లాది కార్మిక వర్గం జరిపిన సమ్మెల పోరాటం,ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలని నిర్వీర్యం చేసి బడా పెట్టుబడిదారులు,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తమ విధానాలు రూపొందిస్తూ, ప్రజాతంత్ర శక్తులను, అభ్యుదయ వాదులను నియంత్రిస్తూ భారత రాజ్యాంగాన్నే మార్పు చేయాలని ఆలోచిస్తున్న వేళ యావత్ భారత దేశ ప్రజానీకం సార్వత్రిక ఎన్నికల్లో పాలక పార్టీలు ఆశించిన ఎన్నికల ఫలితాలకు భిన్నంగా తీర్పునిచ్చారని గుర్తు చేశారు. భారతదేశంలో పాలక ప్రభుత్వాలు మారటం కాదని, ఆ ప్రభుత్వాలు అవలంబించే విధానాల్లోనే మార్పు రావాలని తెలిపారు.ప్రత్యేకించి వామపక్ష ప్రభుత్వాలు అధికారంలో ఉన్నచోట్ల ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేస్తున్నారని అందుకని విశాల ప్రజానీకానికి,కార్మిక కర్షక వర్గాలకు అనుకూలమైన ప్రత్యామ్నాయ విధానాలను అవలంబించే వారిని కార్మిక వర్గం సంపూర్ణంగా బలపరచాలని పిలుపునిచ్చారు. "సిఐటియు విశిష్టత" అనే అంశంపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ బోధిస్తూ,భారతదేశంలో స్వాతంత్రోద్యమ కాలంలో రైల్వే వ్యవస్థ ఏర్పాటు తర్వాతనే ఆధునిక కార్మిక వ్యవస్థ ఏర్పాటయిందని పేర్కొన్నారు.భారతదేశంలో ఏర్పడ్డ కార్మిక సంఘాలు అనేక చీలికలు,పేలికలుగా వ్యవహరిస్తుండటం తో "కార్మికవర్గ ఐక్యత,పోరాటం" అనే నినాదంతో 1970 మే 30వ తేదీన కలకత్తాలో బీ.టీ.రణదీవే అధ్యక్షులు,పి. రామ్మూర్తి ప్రధాన కార్యదర్శులుగా సిఐటియు ఆవిర్భవించిందని పేర్కొన్నారు.సిఐటియు ఆవిర్భావం తర్వాతనే 1974లో చారిత్రాత్మక రైల్వేసమ్మె జరిగిందని,అధిక ధరలకు వ్యతిరేకంగా 1982లో సార్వత్రిక సమ్మె జరిగిందని పేర్కొన్నారు.భారతదేశంలో కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తూ 1991 నుండి దేశంలో అమలవుతున్న నూతన ఆర్థిక,పారిశ్రామిక విధానాలకు వ్యతిరేకంగా నాడు లక్షల మందితో ప్రారంభమైన పోరాటం నేడు కోట్లాది మంది ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు సమ్మెలలో పాల్గొంటున్నారని తెలిపారు.ఇది పెరిగిన సిఐటియు విశిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్మిక వర్గం కేవలం తమ ఉద్యోగాలు, వేతనాలు, సమస్యలకే పరిమితం కాకుండా ఆర్థిక అసమానతలు,నిరుద్యోగం, శ్రమదోపిడి,వివక్షత మతోన్మాదం వంటి విషయాలకు వ్యతిరేకంగా ఆయా రంగాలలోని కార్మిక వర్గాన్ని కార్యాచరణలోకి తీసుకు రావాలని అంతర్జాతీయ థృక్పదం కలిగి ఉండటం ద్వారా కార్మిక వర్గంలో మమేకమై కార్మికవర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఆర్టీసీలో "ఎస్ డబ్ల్యూ ఎఫ్ పని పద్ధతులు" అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు బోధిస్తూ, ఆర్టీసీ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని సమస్యల పరిష్కారం కోసం స్వతంత్ర కార్యాచరణ నిర్వహిస్తూనే, ఐక్య కార్మికోద్యమానికి రూపకల్పన చేయాలని సూచించారు.మిగతా రంగాల్లో కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలకు సంఘీభావం తెలుపాలని,వారి పోరాటాలు జయప్రదం అయ్యే వరకు అండగా నిలవాలని సూచించారు.సంఘం నిర్మాణంలో ప్రజాతంత్ర పని విధానం అమలు చేయాలని సభ్యుల నుండి వచ్చే సమస్యలను ఓపిగ్గా వినాలని, సమావేశాల్లో నిర్ణయాలు చేసేటప్పుడు అందరూ భాగస్వామ్యం వహించాలని, పని విధానంలో వ్యక్తిగత శ్రద్ధ చూపెట్టాలని ఇదే ఎస్ డబ్ల్యూ ఎఫ్ పని విధానమని పేర్కొన్నారు.మంచినీళ్ల సమస్య నుండి మహాలక్ష్మి టికెట్ సమస్యల వరకూ సమస్యలను అధ్యయనం చేసేదీ,పరిష్కారం కోసం కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసేది ఆర్టీసీలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమే అని పేర్కొన్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ అంటే కేవలం సంఘం సభ్యులకే కాకుండా యావత్ డిపోలోని అందరు ఉద్యోగులు,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,వారి సమస్యలను నిశితంగా అధ్యయనం చేయాలని, కార్మికులందరికీ భరోసా కల్పించే విధంగా నాయకుల కార్యకర్తల పని విధానం ఉండాలని సూచించారు.

కరీంనగర్ జోన్‌లోని ఖమ్మం,వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ రీజియన్ల నుండి ఎంపికైన నాయకత్వం, కార్యకర్తలు పాల్గొన్న ఈ శిక్షణా తరగతులకు మణుగూరు డిపో ఆతిథ్యమిచ్చింది. ఖమ్మం రీజినల్ సహాయ కార్యదర్శి కూరపాటి వెంకట రామారావు బోధకులను వేదిక మీదకు ఆహ్వానించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు రీజనల్ అధ్యక్షులు బాణాల రాంబాబు రీజినల్ కార్యనిర్వాక అధ్యక్షులు గుండు మాధవరావు మణుగూరు డిపో కార్యదర్శి తాటి సుధాకర్ జోనల్, రీజినల్ కమిటీల నాయకులు సి హెచ్ వి కృష్ణారెడ్డి,ఇసనపల్లి శామ్యూల్, పగిళ్లపల్లి నరసింహారావు, భూక్యా బాలకృష్ణ,సరిత,లక్ష్మి, శాంతకుమారి, గడ్డం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోనీ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ నేతలు చిన్న విశ్వనాథం సుతారి రాములు కోరారు. బుధవారం రోజున సి ప్రభాకర్ భవన్లో ఆరులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని పేదల తోటి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వహిస్తున్న సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయుటలో నిర్లక్ష్యం చేయవద్దని పారదర్శకంగా ఉండాలని వివరించారు. గత ప్రభుత్వం లో పాదయాత్రల పేరున ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సర్వే జరిపి 1500 మంది అరులైన వారు ఉన్నారని వారి సర్వేలో తేల్చి చెప్పారు వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కేవలం డ్రా తీసి 80 మంది వరకే ఇచ్చేసి చేతులు దులిపేసినారు ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో ఓట్లలో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇల్లు కట్టించి ఇస్తామని స్థలము ఉంటే ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించింది సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్ధిదారులు గుర్తించుటలో ప్రభుత్వం విఫలం చెందారని పేర్కొన్నారు సిపిఐ పట్టణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాము గుర్తించిన వారికి ఆరులైన పేదలుగా సర్వే జరిపి ఇవ్వాలని కోరారు. ప్రధానంగా పట్టణంలోని వేసుకొని గుట్ట అర్బన్ కాలనీ మాదాపూర్ రోడ్డు కాలనీ నక్కల గుట్ట కాలనీ అన్నమయ్య గుట్ట బీసీ కాలనీలలో చాలామందికి గత ప్రభుత్వాలు పట్టాలి ఇచ్చి వదిలేసేరు. పట్టాలు తీసుకున్నవారు. అక్కడ ఇండ్లని కొంతమంది నిర్మాణం చేయకుండా అమ్ముకుంటున్నారు. కాబట్టి ఆ కాలనీలలో సమగ్ర సర్వే జరిపి పుల్ల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ ఆ స్థలము లను అర్హులైన పేదలకు కట్టుకొనుటకు లేదా కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ మాజీ కార్యదర్శి ఎద్దండి భూమయ్య సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగోరి హనుమంత ఎస్ దేవదాస్ రామిల్ల రాంబాబు పట్టణ కార్యదర్శి ఏ న్నం రాధా సాంబార్ మహేష్ అందే రామయ్య ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు కార్యాచరణ

### మంత్రి పి నారాయణ..

### రాజమండ్రి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి..

### పెట్రోల్ బంకు ద్వారా నగర పాలక సంస్థ కు అదనపు ఆదాయం..



రాజమహేంద్రవరం, డిసెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో ప్రారంభించిన ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంకు) ఇతర కార్పొరేషన్లకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డా.పి.నారాయణ అన్నారు.బుధవారం స్థానిక క్వారీ సెంటర్ రైతు బజారు ప్రక్కన కోటి 95 లక్షల 85 వేల రూపాయలతో నిర్మించిన ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంకు) ను రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డా.పి.నారాయణ జిల్లా కలెక్టర్, ఆర్ ఎం సి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణలతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో నూతనంగా ప్రారంభించుకున్న పెట్రోల్ బంకును స్ఫూర్తిదాయంగా తీసుకొని, రాష్ట్ర వ్యాప్తంగావున్న 123 మున్సిపాలిటీ పరిధిలో పెట్రోల్ బంకులు నిర్మాణానికికార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కు సంబంధించి వినియోగిస్తున్న వాహనాల ఆయిల్స్ ప్రతి నెలా 25.54 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఆర్ ఎమ్ సి ద్వారా ఐ ఒ సి ఎల్ సౌజన్యం తో పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఈ పెట్రోల్ బంకు నిర్మాణానికి నగరపాలక సంస్థ అందుకు అవసరమయ్యే స్థలాన్ని అందించినట్లు చెప్పారు. ఈ బంక్ ఏర్పాటు ద్వారా రోజుకు 3 లక్ష రూపాయలు టర్నోవర్ జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపదను సృష్టించే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు టాక్స్ రూపంలో కట్టిన 3,200 కోట్లు పురపాలక సంఘాలకు ఇవ్వకుండా నిలుపుదల చేశారన్నారు. ఇప్పటికే తొలి విడతగా పురపాలక సంఘాలకు 15 వ ఆర్థిక నిధులు ఇచ్చామని, రెండో విడత కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఈ బంక్ నిర్వాహణలో స్వయం సంఘాలోని మహిళకు ఉపాధి కల్పించే విధంగా వారిని నిర్వాహణ విధుల్లోనికి తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్ ఎం సి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణచౌదరి, ఇండియన్ ఆయిల్ సీనియర్ మేనేజర్ ప్రశాంత్ చౌహన్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, ఐఒసిఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ చే వర్క్ షాప్ ఆన్ ఎలక్ట్రికల్ సేఫ్టీ పై అవగాహన సదస్సు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 18: బుధవారం న కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు డిఎంఎస్ ఎలక్ట్రికల్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ ఎస్. ఆనంద్ వేల్ కొత్తగూడెం ఏరియా లోని (ఈ ఒ ఎం) ఇంజనేర్స్ మేనేజర్ తో ఎలక్ట్రికల్ వర్క్స్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షా సమావేశాన్ని కి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ పని చేయనప్పుడు ఎలాంటి అజాగ్రత్తగాలకు లోన్ కాకుండా ప్రతి ఉద్యోగి ఎస్ఓపి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ఎస్ఎంపి (సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్)లను పాటిస్తూ వారికి కేటాయించారు పనులను చేయాలని సూచించారు. తద్వారా వారు రక్షణతో పనిచేయడమే కాకుండా వారి తోటి వారిని కూడా రక్షణతో పని చేయించినట్లుగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ ఎలక్ట్రికల్ తో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఏజెంట్ బి.రవీందర్, డిజిఎం (ఈ&ఎం) జే.వి.ఆర్ సి.హెచ్.పి కే.సోమశేఖర రావు, పిఓ ఎం. రమేష్ ఇతర అధికారులు కొత్తగూడెం ఏరియాలోని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మేనేజర్ లు పాల్గొన్నారు.



## రిపోర్టర్ పై దూర్భాషలాడిన డిఎస్పి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 18: రిపోర్టర్ పై దూర్భాషలాడిన డిఎస్పి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి. ఓ రిపోర్టర్ పై పరుష పదజాలం వాడిన కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావుపై జిల్లా అడిషనల్ ఎస్పీకి TSJU, NUJ (I) సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. సదాశివనగర్ మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ రఫిక్ ఓ కేసు విషయంలో కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు దగ్గరికి వెళ్లాడు. తనను తాను పరిచయం చేసుకునే క్రమంలో నువ్వు ఎవరైతే నాకేంటి రా.. అంటూ ఇతర అసభ్య పదజాలంతో దూషించారు. ఒక జర్నలిస్టు పట్ల డిఎస్పీ తీరుపై జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్కల వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇలియాస్, కార్యదర్శి మధు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సాయిలు, శ్రావణ్, రఫిక్, అంజల్ రెడ్డి, నర్సాగౌడ్, మహేష్ గౌడ్, బాలాజీ, రాము, వినోద్, శ్రవణ్, రాజ్ కుమార్, ఆనంద్, భాస్కర్, తదితర జర్నలిస్టులు ఉన్నారు.



## బీజేపీ బూత్ కమిటీల నియామకం

తొర్రూరు, డిసెంబర్ 18 వాయిస్ టుడే : భారతీయ జనతా పార్టీ (బీజేపీ)సంస్థాగత పర్వం లో భాగంగా బూత్ కమిటీ ల నియామక ప్రక్రియ ప్రారంభం అయింది. బుధవారం తొర్రూరు పట్టణంలో స్థానిక 261,264 బూత్ కమిటీల సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జీ మంగళపల్లి యాకయ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు . ఈసమావేశంలో బీజేపీ రిటర్నింగ్ అధికారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 261బూత్ కమిటీ అధ్యక్షులు గా బొమ్మరాతి రాజ్ కుమార్,264 నర్కుటి ఛలపతి రాజ్ , వీరితోపాటు మరో 11మందితో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రజాస్వామ్య బద్ధంగా, పార్టీ రాజ్యాంగానుసారంగా ప్రతీ మూడేళ్లకోసారి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అని తెలిపారు.ధేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ నిర్మాణం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఇస్తూ పార్టీలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించే పార్టీ బీజేపీ మాత్రమేనని తెలిపారు.బూత్ కమిటీల నిర్మాణం పకడ్బందీగా పూర్తి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం ఉపయోగపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శులు మోడపల్లి సోమన్న,రచ్చ కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు , వివిధ మోర్చాల బాధ్యులు గట్టు రాంబాబు,పైండ్ల రాజేష్, కాగు నవీన్, రాయపురం రాజకుమార్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,కుమ్మరికుంట్ల శివ, వెంకన్న, సురేష్, సందీప్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్స్‌లో మెరిసిన త్రివేణి విద్యార్థులు



ఖమ్మం, డిసెంబర్ 18 ( వాయిస్ టుడే ) ఖమ్మం నగరంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ టోర్నమెంట్ లో బ్యాడ్మింటన్ విభాగంలో త్రివేణి పాఠశాలకు చెందిన అబ్బూరి వినయ్ జిల్లా స్థాయిలో మొదటి ప్రైజ్, బచ్చు విశ్వతేజన్ జిల్లా స్థాయిలో సెకండ్ ప్రైస్ గెలుచుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయానీది హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### హరీష్ రావు... నీ మామను ఫామ్ హౌస్ నుండి అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదా పోషించమనండి..

### ప్రజలకు సమాధానం ఇవ్వమనండి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అసెంబ్లీలో కోమటిరెడ్డి వేంకట రెడ్డి పై హరీష్ రావు చేసిన వాక్యాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా ఖండించారు. ప్రతి పక్ష నాయకుడు తాగి ఫామ్ హౌస్ లో పడుకుని ఉంటే ఇక్కడ మాత్రం హరీష్ రావు తెలంగాణ కోసం మంత్రి పదవి త్యాగం చేసిన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి పై ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు.వాళ్ళ మామా గుర్తుకు వచ్చి హరీష్ రావు ఈ మాటలు మాట్లాడినట్లు ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడు తన బాధ్యత వహించకుండా తాగి ఫామ్ హౌస్ లో పడుకున్నారని,మీకు ఉన్న అలవాట్లు మాకు ఉన్నాయని అనుకోవటం ఆచర్యంగా ఉందన్నారు.గతంలో ఇప్పటి ప్రతి పక్ష నాయకుడు తాగి హెలికాప్టర్ నుండి కిందపడ్డ విషయం అందరికి తెలిసిందే అన్నారు.తెలంగాణ కోసం అగ్గిపెట్ట దొరకలేదాని డ్రామాలు ఆడిన మీరు ఈరోజు తెలంగాణ కోసం మంత్రి పదవి తాగ్యం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పై వాక్యాలు చేయడం సరికాదని మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే ఎవరు క్షమించారన్నారు.



## అసెంబ్లీలో గొల్లకురుమల సమస్యలపై చర్చించాలి

### జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

తొర్రూరు, డిసెంబర్ 18 వాయిస్ టుడే : ప్రస్తుతం జరిగే శీతకాల అసెంబ్లీ సమావేశాల్లో గొల్లకురుమల సమస్యల గురించి చర్చించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమ నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం బోల్లం అశోక్ మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ భూములను రక్షించి గొర్రెల కాపరులకు మూగజీవాల మేత కోసం కేటాయించాలన్నారు. కుక్కల దాడిలో, ఇతర కారణాలతో చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా గొర్రెల కాపరికి నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై నేడు ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాకు గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం నాయకులు ఆమడగాని యాకయ్య, కొండ బిక్షం, కొండ రాము, లక్ష్మణ్, మద్దుల యాకన్న, దేగ కుమారస్వామి, ఆమడగాని రాజ్ కుమార్, ఉప్పలయ్య, ఆమడగాని ఐలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పుష్పాలంకరణ వేడుకలో ఝాన్సీ రెడ్డి

వాయిస్ టుడే తొర్రూర్ డిసెంబర్ 18 : తొర్రూరు పట్టణంలోని 12 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ నాయకులు చిదిరాల రవి కూతురు నూతన పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఝాన్సీ రెడ్డి వెంట.. మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ, మరియు మండల అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు.

## దేశి బ్యాచ్ ఇన్ పుట్ డీలర్లకు శిక్షణ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 18: దేశి బ్యాచ్ లో 2024-25 సంవత్సరంలో శిక్షణ పొందుతున్న దేశీ బ్యాచ్ ఇన్పుట్ డీలర్లకు బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి బాబురావు డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్పుట్ డీలర్లకు బ్యాగులు ఆరు రిజిస్టర్లు 1)సమస్య పరిష్కార రిజిస్టర్ 2) పొలము సందర్శన రిజిస్టర్ 3) ప్రాంతాలవారి పంటల రిజిస్టర్ 4) అసైన్మెంట్ రిజిస్టర్ 5) రైతు విజయ గాధ రిజిస్టర్ మరియు 6) హెర్బేరియం రిజిస్టర్ లను డీలర్లు ఏ విధంగా నిర్వహించాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు మాట్లాడుతూ నత్రజని ఎరువు వాడకం (యూరియా ఎరువు) తగ్గించుకొనుటకు జీవన ఎరువు అజోల్ల వినియోగం గురించి డీలర్లకు వివరించారు. అజోల్లా జీవన ఎరువు గాలిలో ఉన్న నత్రజని గ్రహించి పొలంలో పంటకు అందజేయడం ద్వారా యూరియా ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. దేశీ సభ్యులకు మునగ సాగు వల్ల వచ్చే ఆర్థికపరమైన లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, రంజిత్ కుమార్ దేశీ సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిఒక్కరిలో దైవచింతనను పెంపొంచాలి: రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట, వాయిస్ టుడే: ప్రతిఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో అఖిల భారత దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి 21వ మహా పడిపూజ కార్యక్రమం భక్తుల జయజయ ద్వానాల మధ్య బుధవారం కన్నుల పండుగ జరిగింది. అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు రాజ్ కుమార్ రెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో ఆధ్యాత్మికను పెరిగేలా చూడాలని కోరారు. అనంతరం వందలాది మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప పడిపూజ అనంతరం జరిగిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి రాజ్ కుమార్ రెడ్డి రూ.21 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, పూజారులు, ఫౌండేషన్ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణ



కరీంనగర్ డిసెంబర్ 18(వాయిస్ టుడే)స్థానిక వసంత్ వాలి హై స్కూల్ హనుమాననగర్, కరీంనగర్లో నిర్వహించుకున్న జిల్లాస్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసింది. ఇందులో భాగంగా భాగంగా తేదీ 30-11-2024న పాఠశాల స్థాయిలో 9-12-24 మండల స్థాయిలో 18-12-24న జిల్లాస్థాయిలో అనగా ఈరోజు ఇది టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ పరీక్షలో ఎంపికైనటువంటి విద్యార్థులు తేదీ 28-12-24 లో జరిగేటువంటి రాష్ట్రస్థాయి పరీక్షకు హాజరవుతారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ నుంచి హాజరైన అకాడమిక్ మానిటర్ కోఆర్డినేటర్ కర్ర అశోక రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు భవిష్యత్తులో రాయబోయే అన్ని రకాల పోటీ పరీక్షలకు ఒక అనుభవంగా ఉపయోగపడుతుంది మిమ్మల్ని మీరు పరీక్షించుకోవడానికి కాంపిటీషన్ స్పిరిట్ డెవలప్మెంట్ కు ఉపయోగపడతాయి అని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో సైన్స్ పరీక్షలో మంచి మార్కులు సాధిస్తారని దానికి ఈ పరీక్షలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం టీబీఎస్ఎఫ్ అధ్యక్షులు రావుల గంగారాం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వసంత్ వాలి విద్యాసంస్థల చైర్మన్ ఏ.బుచ్చిరెడ్డి , మానిటరింగ్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ సిహెచ్.జైపాల్ రెడ్డి, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి. ఆంజనేయులు, టీబీఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీ టీ. వెంకటరమణ, టి బి ఎస్ ఎఫ్ ట్రెజరరీ కరుణాకర్ రావు, టీబీఎస్ఎఫ్ జిల్లా సభ్యులు ఏ. సురేందర్ టి బి ఎస్ ఎఫ్ సభ్యులు కె. శివ ప్రసాద్, ఆర్ మహేష్, జి శంకరయ్య ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వర్గీకరణపై నేడు బహిరంగ విచారణ

### హనుమకొండ కలెక్టరేట్ లో విచారణ చేపట్టనున్న కమిషన్

### షెడ్యూల్ కులాలు ఉప కులాలు సంఘ నాయకుల నుండి వినతి పత్రాల స్వీకరణ

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 18 : షెడ్యూల్ కులాలు ఉపకులాల వర్గీకరణ పై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ నేడు బహిరంగ విచారణ జరపనుంది. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలలో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యాయానం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బహిరంగ విచారణ జరగనుంది ఇందుకోసం షెడ్యూల్ కులాలు ఉప కులాల సంఘం నాయకులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే అందించవచ్చని డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు.

## జస్టిస్ షమీమ్ అక్తర్‌కు ఘన స్వాగతం

### ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు జిల్లా కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి పూల మొక్కలను అందించి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి ప్రజలు, వివిధ వర్గాల నుండి వినతులు, అభిప్రాయాలను జస్టిస్ షమీమ్ అక్తర్ సేకరిస్తారని జిల్లా అధికారులు తెలిపారు.

## తాండూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లో గెలుపొందిన CSK జట్టు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 18 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ మండలం లో జరిగిన తాండూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో Csk vs KXLP జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో 8 రన్స్ తేడాతో విజయం సాధించిన CSK జట్టు. ఈ కార్యక్రమానికి TPCC రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, తాండూర్ సర్కిల్ సీఐ కుమార్ స్వామి ముఖ్య అథిదిగా పాల్గొని ఫైనాన్సులో గెలుపొందిన జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాండూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజేత కి 30000/- , రన్నర్ కి 15000/- అందచేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ SI కిరణ్, మదారం SI సౌజన్య, తాండూర్ మండల నాయకులు సురం రవీందర్ రెడ్డి, ఎలుక రాంచందర్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.